www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 188 శుక్రవారం, ఏప్రిల్ 03, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
98663330400

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

## - సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతు న్నాయి .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన– ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఎటిఎంలా ప్రాజెక్ట్ను వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో మిగతా2లో...



## యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

**అమెరికా,ఏప్రిల్ 02 :** అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇరాన్ భారీ హెచ్చరిక జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లో యుద్ధాన్ని ఆపేది లేదని స్పష్టం చేసింది. అమెరికా బెదిరింపులకు లొంగబోమని తెలిపింది. యుద్ధం ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రకరకాల ప్రకటనలు చేస్తున్న వేళ ఇరాన్ చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. ఈ మేరకు ఇండియాలోని ఇరాన్ ఎంబసీ తన సోషల్

మిగతా2లో...

# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

## - పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు



**సంగారెడ్డి,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజ కవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీని యర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీ యాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోష ల్ మీడియాలో అత్యంత చురుకుగా మిగతా2లో...

# అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

## - ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు.

మిగతా2లో...

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం మిగతా2లో...

# భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

## - అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి



**రంగారెడ్డి,ఏప్రిల్ 02 (పిసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.



## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

# కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

## - ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపె నీయా..? అని మండిపడ్డారు. మిగతా2లో...

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**● వైసీపీ వాకౌట్ ● చర్చలో 11 పార్టీలు..18 మంది సభ్యులు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. దీంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదముద్ర ప్రక్రియ ముగిసింది. ఈ బిల్లును కేంద్రం రాష్ట్రపతికి పంప నుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సం తకం చేసిన తరువాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుం ది. గురువారం రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహా య మంత్రి నిత్యానంద రారు బిల్లును ప్రవే శపెట్ట నున్నారు.రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ బిల్లుపై చర్చకు అనుమతి ఇచ్చారు. అమ రావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో 11 పార్టీలు నుంచి 18 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే వైసీపీ రాజ్యసభలో కూడా బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేసింది.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతల కు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి



అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

## సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం**

**తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే




గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతు ందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరిం చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందిం చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధి కారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూ నిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

## యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా వేదికగా ఈ ప్రకటన చేసింది."మేం అమెరికా బాంబుల కారణంగా రాతియుగంలోకి వెళ్లడం లేదు. మాకు 7,000 ఏళ్ల నాగరిక చరిత్ర ఉంది. చరిత్రకు ఈ విషయం తెలుసు. అమాయకులైన పిల్లల్ని చంపి, అమానవీయ నేరాలు చేస్తున్న మీరు రాతియుగాన్ని ఆధునిక ప్రపంచంలోకి తెచ్చారు అనేది స్పష్టం" అని తన ట్వీట్‌లో పేర్కొంది. ఇరాన్‌తో యుద్ధంపై బుధవా రం రాత్రి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తాము ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం కారణంగా ఆ దేశం రాతియుగంలోకి వెళ్తుందన్నారు. ఇరాన్ సైన్యం, నేవీ పూర్తిగా బలహీనపడిపోయాయని చెప్పారు. యుద్ధాన్ని రెండు, మూడు వారాల్లో ముగిస్తామ న్నారు. అయితే, ఇరాన్ మిలిటరీ మాత్రం ట్రంప్ ప్రకటనకు ధీటుగా స్పందించింది. అమెరికాకు తీవ్ర అవమానం జరిగే వరకు యుద్ధాన్ని వదలేది లేదని, అమెరికా పశ్చాత్తాప పడి, లొంగిపోయే వరకు తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇరాన్ మిలిటరీకి నష్టం జరిగిందన్న అమెరికా ఆరోపణల్ని కూడా ఆ దేశం ఖండించింది. అమెరికా తమను తక్కువగా అంచనా వేసిందని అభిప్రాయపడింది. ఇరాన్ సైనిక ప్రతినిధి ఒకరు ఈ వ్యాఖ్యలు చేశారు. తమ దేశం దగ్గరున్న సైనిక శక్తి, మిస్సైళ్ల తయారీ గురించి అమెరికా ఇంటెలిజెన్స్‌కు సరిగ్గా తెలియదన్నారు. లాంగ్ రేంజ్ అటాక్ మిస్సైల్స్ డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, స్పెషలైజ్డ్ ఎక్విప్‌మెంట్ వంటివి తమ దేశం దగ్గరున్నాయని ఇరాన్ ప్రతినిధి మీడియాతో తెలిపారు.

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

(మొదటి పేజీ తరువాయి)

హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

(మొదటి పేజీ తరువాయి)

చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. ÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.


## కమీషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు.

కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

## రాష్ట్రప్రజలకు కెసిఆర్ హనుమత్ జయంతి శుభాకాక్షలు



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి భక్తుడుగా, బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్నతుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు 'న వాక్యదోషం నచ అపశబ్దం'..అంటే., ఎటువంటి దోషాలు లేని భాషతో, ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయానికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. జ్ఞానం వాక్చాతుర్యం బలం భక్తి వినయం అన్నీ కలెగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం హనుమంతుడికే సాధ్యం అన్నారు. వారి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరానికి ఆచరణీయమని కేసీఆర్ తెలిపారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో, తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని హనుమంతుడు రాష్ట్ర ప్రజలకు అందించాలని, ప్రగతి తిరిగి పుంజుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కేసీఆర్ ప్రార్థించారు.


## సమస్యల పరిష్కారం దిశగా ములుగు మున్సిపాలిటీ 14వ వార్డు లో జరిగిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక




**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(పీపుల్స్ న్యూస్):** ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ ఆఫీసు వెనుక కాలనీకి సంబంధించినటువంటి సిసి రోడ్ల సమస్యను డ్రైనేజీ సమస్యను ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను ములుగు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మున్సిపల్ సిబ్బందికి రాత పూర్వకంగా అందించడం జరిగింది. అలాగే కాలనీలో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యలను విద్యుత్ సమస్యలను రోడ్ల సమస్యలను కొత్త మున్సిపాలిటీ పాలకవర్గం అధికార యంత్రాంగం త్వరలో పరిష్కరించి వర్షాకాలం రాకముందే డ్రైనేజీ సమస్యను పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులందరూయి మునిసిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా ని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చాపర్తి రాజు ,పరికిరాల సాగర్, పరికరాల సదానందం, ముప్పు భవాని, స్వప్న, హరిత, సరిత తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిర్ర శోభా దేవి- రాజు గౌడ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు

**-శాలువాతో సన్మానించి చిర్ర శోభా దేవి-రాజు గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న వేముల మహేందర్ గౌడ్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(పీపుల్స్ న్యూస్):** కేయూ పాలకమండలి సభ్యుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, కమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ శోభా దేవి దంపతుల 19వ వివాహ వార్షికోత్సవ వేడుకలు హన్మకొండలోని వారి స్వగృహంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ వేముల మహేందర్ గౌడ్ ఈ వేడుకలకు హాజరై చిర్ర శోభా దేవి–రాజు గౌడ్ దంపతుల వైవాహిక జీవితానికి సంబంధించిన చిత్రపటాన్ని బహుకరించి..శాలువాతో ఘనంగా సత్కరించి..వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ మాట్లాడారు. గత 19 సంవత్సరాల క్రితం మూడుముళ్ల బంధంతో.. ఏడడుగుల అనుబంధంతో ఏకమై..అన్యోన్యమైన జీవితంలో ఇద్దరు ఆణిముత్యాలకు జన్మనిచ్చి.. ఆదర్శ దంపతులుగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్న చిర్ర శోభా దేవి–రాజు గౌడ్ దంపతులు కలకాలం నిండు నూరేళ్లు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి జీవించాలని, వారు ఎంచుకున్న మార్గంలో మరింత రాణించాలని ఆయన ఆకాంక్షించారు

## పొట్లాపురం పంప్ హౌస్ ద్వారా సాగునీరు అందించాలని.

**గ్రామ సభలో సర్పంచి గారికి వినతి.**
**సిపిఐ గ్రామ కమిటీ.**







**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్)** ములుగు మండలం. రాయినిగూడెం గ్రామంలోనికి అన్ని చెరువులకు పొట్లాపురం పంప్ హౌస్ ద్వారా సాగునీరు ప్రభుత్వం అందించాలని. ఎస్సారెస్పీ కాలవలోనికి పొట్లాపురం పంప్ హౌస్ వాటర్ వదలాలని. లక్నవరం చెరువులోని టెన్నిస్ పి మోటార్ల మరమ్మతు చేయాలని. రాయినిగూడెం పిహెచ్సి దావకాలను 24 గంటల సదుపాయం కల్పించాలని. రాయినిగూడెం గ్రామంలోని భూ సమస్యలను పరిష్కరించాలని. కేసులు అయిన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ సమితి ఆధ్వర్యంలో గ్రామ సభలో రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రం కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు తవిటి నారాయణ. గ్రామ కార్యదర్శి మంకిడి కృష్ణయ్య. కమిటీ సహాయ కార్యదర్శి వట్టం సమ్మయ్య. కమిటీ సభ్యులు ఆగబోయిన పోతాయా పుల్లయ్య ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు బిక్కినేని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయ సాధనలో పయనించాలి

**సీఐ నరేష్ కుమార్ గౌడ్**
**భూపాలపల్లిలో ఘనంగా పాపన్న వర్ధంతి వేడుకలు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలో పయనించాలని సీఐ నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లు మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆయన గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని అన్నారు. పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ చేసిన సేవలు మనందరికి గర్వకారణమన్నారు. ప్రతి మండలకేంద్రంలో పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని, ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు కూనూరి సురేష్ గౌడ్, బుర్ర సునిత గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, జగన్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గైని ఎల్లా గౌడ్, నాగపూరి సమ్మయ్య గౌడ్, ఏరుకొండ గణపతి గౌడ్, విజేందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, చుక్క బాలరాజు గౌడ్, కోల తిరుపతి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శేఖర్ గౌడ్, వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రభుత్వ అభివృద్ధి పై అవగాహనతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం

**అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలి.**
**అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట.**
**ప్రతి మహిళను మహిళా సంఘాలలో చేర్పించాలి.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**







**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్)**గ్రామాల అభివృద్ధిలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని, ప్రతి మహిళను మహిళా సంఘాలలో చేర్పించడానికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు.గురువారం ములుగు మున్సిపాలిటలోని ఆరవ వార్డు లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ మండల,జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని,పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడానికి కోటి 25 లక్షల రూపాయలతో ప్రత్యేక వాహనాలను కొనుగోలు చేయడమే కాకుండా 50 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులను ఈనెల 15 నుండి ప్రారంభించడం జరుగుతుందని వివరిం చారు. పారిశుద్ధ్య కార్మికులు నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం హర్షించదగ్గ విషయమని, వారి వేతనాల పెంపు కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్నదని తెలిపారు. అన్ని రంగాలలో మహిళలు ప్రాతినిధ్యం వహించేందుకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాల వారికి 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, మరో 43 వేల కోట్ల రూపాయల రుణాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, పలు రకాల పెన్షన్లు పొందని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి కుటుంబంలోని మహిళ సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. మహిళా సంఘాల సభ్యురాలకు వైద్య పరీక్షలు నిర్వహించడం కోసం ఒక్కొక్క మహిళకు 5 వేల నుండి పదివేల రూపాయల విలువ గల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సంఘ సభ్యురాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సంఘంలోని సభ్యురాలు రుణాలు పొంది మరణించిన పక్షంలో రెండు లక్షల రూపాయల రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తున్నదని, ఇప్పటివరకు 41 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగిందని వివరించారు. బ్యాంకు తరహాలోనే స్త్రీ నిధి, సర్ఫ్ సంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంధాలయం చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తా

**-నమ్మించి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను**
**-మెట్ పల్లి గ్రామ సర్పంచ్ మంద సుధాకర్**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):** గ్రామంలో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని, తనను నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని మెట్ పల్లి గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్ పల్లిలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన సర్పంచ్ మంద సుధాకర్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న ప్రతి పౌరుడు తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజల భాగస్వామ్యంతో, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మెట్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామాన్ని మరో గంగాదేవి పల్లి గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేకమైన సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలకు అందేటట్లు చూస్తానని, అధికారుల అండదండలతో గ్రామాన్ని సుందరీకరణ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, మండల అధికారులు, మహిళలు, యువకులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావడమే మనం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఇచ్చే అసలైన ఘన నివాళి

**జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్**
**-బీసీ యువత సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలి**
**-జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మహేందర్ గౌడ్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్)**తొలి బహుజన విప్లవ వీరుడు, అణగారిన వర్గాల కోసం మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా హన్మకొండలోని (గోపా) గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ కార్యాలయంలో జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మహేందర్ గౌడ్ లు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలో సామాన్య గౌడ కులంలో జన్మించి 18వ శతాబ్దంలోనే కల్లు గీస్తే ఏమొస్తది..కొడితే గోల్కొండ కోటను కొట్టాలి అనే నినాదంతో తన చుట్టూ ఉన్న కులాలను కలుపుకొని మొగల్ సామ్రాజ్యంపై దండెత్తి మొగలాయి సామ్రాజ్యాన్ని ఆక్రమించిన పోరాటయోధుడు పాపన్న గౌడ్ అని, బీసీ యువత పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరవై శాతం జనాభా ఉన్న బీసీలు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టిస్తేనే మనం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఇచ్చే నిజమైన ఘన నివాళి అని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, రాజ్యాధికారం సాధించాలంటే కుట్రలకు బలి కావద్దని, అందరం ఏకతాటి మీద ఉంటేనే తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో అయినా రాజ్యాధికారం సాధించగలుగుతామని, అందరం కలిసిగా పోరాటాలు చేసి బహుజన రాజ్యాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.

## నిలువుటద్దం ఎడిటర్ ఎడ్లపల్లి నాగరాజుకు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**-- ఐ ఎన్ టి యు సీ అధ్యక్షుడు కర్క నాగరాజు**



**బాలానగర్ ఏప్రిల్ 03 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయుడు, నిలువుటద్దం పత్రిక స్థాపకుడు ఎడ్లపల్లి నాగరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్ టియుసి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకుడు కర్క నాగరాజు పాల్గొని వై. నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ నిలువుటద్దం పత్రికను స్థాపించి కూకట్ పల్లి పత్రికా రంగంలో ఎడ్లపల్లి నాగరాజు ఓ కొత్త చరిత్రను సృష్టించారని కొనియాడారు. స్థానిక రాజకీయాలు, ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండి ప్రజల వాణిని వెలిబుచ్చిన పత్రికగా నిలువుటద్దం గుర్తింపు పొందిందని తెలిపారు. పత్రికా రంగానికి ఆయన చేసిన సేవలు అమూల్య మైనవని, భౌతికంగా ఆయన మధ్య లేకపోయినా ఆయన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని భావోద్వేగంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. సురేష్, జాయింట్ సెక్రెటరీలు వడ్డే నాగార్జున, పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎడ్లపల్లి నాగరాజు సేవలు పత్రికా ప్రపంచంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి

## ఫతేనగర్‌లో చలివేంద్రం -- ప్రయాణికులకు చల్లని ఉపశమనం



**బాలానగర్ ఏప్రిల్ 03 ( పీపుల్స్ న్యూస్):**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ 118 పరిధిలోని హెచ్పీ రోడ్డు నల్ల పోచమ్మ బస్ స్టాప్ వద్ద భక్తి, సేవాభావం కలిగి అద్భుత కార్యక్రమం నిర్వహించబడింది. వేసవి వేడిని తట్టుకునేందుకు అనిల్, తూము జగదీష్ మిత్రుల బృందం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు చల్లని మజ్జిగను అందించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమశిక్షణతో క్యూ పద్ధతిలో మజ్జిగ పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బస్ కోసం వేచి ఉన్నవారికి గ్లాసులలో మజ్జిగ అందిస్తూ సేవా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు "జై శ్రీరామ్... శ్రీరామ్..." అంటూ నినాదాలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించా రు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ చలివేంద్రం ఈసారి కూడా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో తూము జగదీష్, అనిల్, పవన్, నరసింహ, గ్రేటర్ హైదరాబాద్ మాజీ జాయింట్ సెక్రటరీ అశోక్ చారి తదితరులు మరియు అనేక మంది భక్తులు, మిత్రులు పాల్గొన్నారు. వేసవి కాలంలో ప్రయాణికులకు చల్లని ఉపశమనం అందించిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

## ఫతేనగర్‌లో భక్తి జ్వాలలు రగిలించిన హనుమాన్ జయంతి వేడుకలు

**-- మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్ ఏప్రిల్ 03 ( పీపుల్స్ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పవన్ పుత్రుడు, భక్తి, అతి బలవంతుడు, ధైర్యానికి ప్రతీక వీర హనుమాన్ జయంతి సందర్భంగా ఫతేనగర్ డివిజన్ అంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఈ పర్వ దినాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక హనుమాన్ దేవాలయాలను సందర్శించి, అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో వేడుకల సందడి నెలకొనగా, వేద మంత్రాల నడుమ స్వామివారికి అర్చనలు, అభిషేకాలు జరిపించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు విశేషంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చారు.

## బాలానగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కూకట్ పల్లి నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి**



**బాలానగర్ ఏప్రిల్ 03 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్ పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల కోసం పోరాడిన మహోన్నత విప్లవ వీరుడని కొనియాడారు. 17వ శతాబ్దంలోనే మొఘల్ పాలకుల అణచివేతకు ఎదురు నిలిచి, బహుజనుల ఐక్యత ద్వారా రాజ్యాధికారం సాధ్యమని నిరూపించిన మహానుభావుడని పేర్కొన్నారు. సామాన్యుడిగా ప్రారంభమై, స్వీయ సైన్యంతో దక్కన్ ప్రాంతంలో బహుజనుల సంక్షేమం కోసం పోరాడి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప నాయకుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచారని తెలిపారు. కుల, మత, జాతి భేదాలు లేని సమాజ నిర్మాణం కోసం సుమారు 350 సంవత్సరాల క్రితమే కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని అభివర్ణించారు. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడిగా, అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జమీందార్లు, జాగీర్దార్ల దురాగతాలను ఎదుర్కొన్న ధైర్యవంతుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకుని మొఘల్ శక్తులకు సవాల్ విసిరి, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవర్తిగా ఆయన విశిష్ట స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ డైరెక్టర్ ఎరుపుల మహేందర్, యువ నాయకుడు బతుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా బాలానగర్‌లో భక్తి పారవశ్యం -- సేవా కార్యక్రమాలతో ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్ ఏప్రిల్ 03 ( పీపుల్స్ న్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్ పరిధిలో గురువారం హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలానగర్ డివిజన్ అంతటా భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పలు హనుమాన్ దేవాలయాలను సందర్శించి, శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆలయాల వద్ద పట్టుపులిహోర, దద్దోజనం, అన్నప్రసాదం వంటి నైవేద్యాలను భక్తులకు పంపిణీ చేస్తూ, సేవా భావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో దేవాలయాలకు తరలివచ్చి, భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. భక్తులందరికీ శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాలానగర్ ప్రాంతమంతా భక్తి నినాదాలతో మార్మోగింది.

# ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు తీసుకురావడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**స్థానిక చట్టసభలే గ్రామసభలు.**
**గ్రామసభ తీర్మానం ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు, సమస్యల పరిష్కారం.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**







**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్)**ప్రజల జీవితాలను స్పష్టమైన మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, స్థానిక చట్టసభలే గ్రామ సభలని, గ్రామ సభ తీర్మానం ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు చేయడం, సమస్యలను పరిష్కరించు కుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి గ్రామ సభలు దోహదపడతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం లో ప్రజాపాలన ... ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి హాజరు అయ్యారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రెండు సంవత్సరాల మూడు నెలలలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు సాధించిన విజయాలు ప్రగతి అంశాల వీడియో సందేశాలను గ్రామస్తులకు స్క్రీన్ ల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో సమస్యలను పరిష్కరించడానికి, గ్రామ అభివృద్ధి కోసం 99 రోజుల ప్రణాళిక ప్రగతిని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గం ఏర్పడిన తరువాత గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు జరగాల్సిన కార్యక్రమాలకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి అమలు, ప్రజలకు కావాల్సిన ప్రయోజనాలు, తలెత్తిన సమస్యల పరిష్కారానికి గ్రామ సభల ద్వారా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని తీర్మానాల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులైన వారు గ్రామసభల ద్వారా మళ్లీ దరఖాస్తు సమర్పించ వచ్చని స్పష్టం చేశారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేయడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 లక్షల నుంచి 10 లక్షల పెంపొందించడం జరిగిందని, పేదవారు కడుపునిండా భోజనం చేయాలనే ఉద్దేశం తో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ వ్యాపార రంగాలలో స్థిరమైన ఆర్థిక సాధించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంది పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లో స్థానిక సర్పంచ్ అధికారుల ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ చల్వాయి గ్రామంలో కొత్త రేషన్ కార్డులు అందించడం జరిగిందని, 73 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్య ఇస్తూ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా10 వేల కోట్ల రూపాయల ఖర్చు మహిళ లకు ఆదా అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను, సాధించిన ప్రగతిని వివరాలను ప్రజలకు తెలియజేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి ఐకెపి సెంటర్ల ద్వారా తోడ్పాటు అందించడం జరుగుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు బీమా పథకాల అమలు చేస్తున్నామని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రాబోయే కాలంలో పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరా బీమా పథకం అనే నూతన పథకాలను ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. అనంతరం తాడ్వాయి మండలానికి చెందిన 21 కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అంతకముందు చల్వాయి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సర్పంచ్ మేకల రాధ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి పి ఓ వెంకయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావడమే మనం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఇచ్చే అసలైన ఘన నివాళి




**గౌడ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్**




**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్) :**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కల్లు గీత కార్మికసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ లో పండ్లు పంపిణీ కార్యక్రమంప్రారంభించిన ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ చంద్రశేఖర్ ఇంచర్ల సర్పంచ్ ముసనపల్లి కుమార్ గౌడ్ టీఎస్జీవో అధ్యక్షురాలు మేడి చైతన్య గౌడ్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమంచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బహుజన విప్లవ వీరుడు అని అన్నారు వారి పోరాటచరిత్రను ఈతరం యువతతెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 12 మంది సైన్యంతో ప్రారంభించి 12,000 మంది సైన్యాన్ని తయారు చేసుకుని గోల్కొండ కోటపైన జెండా ఎగరవేసిన రియల్ హీరో సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన స్ఫూర్తితో కల్లు గీత కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వృత్తి సంక్షేమానికి 5000 కోట్లు ప్రకటించాలని పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు టాడి కార్పొరేషన్ చెక్కులు విడుదల చేయాలని ప్రతి సొసైటీకి భూమి కొనుగోలు పథకం కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని. పది లక్షలఎక్స్ గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయాలని ఏజెన్సీ ఏరియా సొసైటీల పైన ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని వారందరికీ ఐడి కార్డులు జారీ చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పెన్షన్ సైట్ ఓపెన్ చేసి పెన్షన్ అందించాలని వారు అన్నారు. ఎన్నికలముందు కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దాక కల్లు గీత కార్మి క సంఘం దశల వారీగా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పులి నర్సింగం గౌడ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాలా మధుకర్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ వసతిగృహధికారి పొన్నం మానస గౌడ్. నవీన్ గౌడ్ డాక్టర్ కైరి అనిల్ కుమార్ గౌడ్ గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ పైడిమల్ల రామన్న గౌడ్ రాపర్తి రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కల్లు గీత కార్మికసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ లో పండ్లు పంపిణీ కార్యక్రమం లో ప్రారంభించిన ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ చంద్రశేఖర్ ఇంచర్ల సర్పంచ్ ముసనపల్లి కుమార్ గౌడ్ టీఎస్జీవో అధ్యక్షురాలు మేడి చైతన్య గౌడ్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ములుగు : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమంచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బహుజన విప్లవ వీరుడు అని అన్నారు వారి పోరాటచరిత్రను ఈతరం యువత తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 12 మంది సైన్యంతో ప్రారంభించి 12,000 మంది సైన్యాన్ని తయారు చేసుకుని గోల్కొండ కోటపైన జెండా ఎగరవేసిన రియల్ హీరో సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన స్ఫూర్తితో కల్లు గీత కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వృత్తి సంక్షేమానికి 5000 కోట్లు ప్రకటించా లని పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు టాడి కార్పొరేషన్ చెక్కులు విడుదల చేయాలని ప్రతి సొసైటీకి భూమి కొనుగోలు పథకం కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని. పది లక్షలఎక్స్ గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయాలని ఏజెన్సీ ఏరియా సొసైటీల పైన ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని వారందరికీ ఐడి కార్డులు జారీ చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పెన్షన్ సైట్ ఓపెన్ చేసి పెన్షన్ అందించాలని వారు అన్నారు. ఎన్నికలముందు కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దాక కల్లు గీత కార్మి క సంఘం దశల వారీగా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పులి నర్సింగం గౌడ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాలా మధుకర్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ వసతిగృహధికారి పొన్నం మానస గౌడ్. నవీన్ గౌడ్ డాక్టర్ కైరి అనిల్ కుమార్ గౌడ్ గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ పైడిమల్ల రామన్న గౌడ్ రాపర్తి రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల బంగారు భవిష్యత్తు

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**






**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):**అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని లక్నవరం క్రాస్ వద్ద ఉన్నా కిచెన్ షెడ్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లతో కలిసి అంగన్వాడి టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి, డిజిటలైజేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం నూతన స్మార్ట్ ఫోన్లను అందిస్తుందని స్పష్టం చేశారు నూతన స్మార్ట్ ఫోన్ ద్వారా అంగన్వాడి టీచర్లు గర్భిణీలు, బాలింతలు, 0-6 సంవత్సరాల పిల్లల వివరాలను నమోదు చేసి వారి వివరాలను డిజిటల్ రికార్డులో భద్రపరచడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు మహిళలు రోజువారి హాజరు నమోదు చేయాలని, పిల్లల ఎత్తు, బరువు, పోషక ఆహారం పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి డేటా అందించాలని అన్నారు. వీటి ద్వారా అంగన్వాడీ కేంద్రంలో పనితీరు ఒకే చోట నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న 5జి స్మార్ట్ ఫోన్ లను వినియోగిస్తూ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాల పనితీరును పిల్లలు, గర్భిణి స్త్రీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలు అందించే పౌష్టిక ఆహార వివరాలను ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతుందని గ్రామాలలో ఉండే పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేరే విధంగా చూడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించి వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, అంగన్‌వాడీ కేంద్రాలు సౌకర్యాల వసతులతో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తూ ప్రీ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం విద్యను కూడా ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 545 టీచర్లకు 5+ స్మార్ట్ ఫోన్ లను అందించడం జరిగిందని, పోర్షన్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ మొబైల్ అప్లికేషన్లను 5జి స్మార్ట్ ఫోన్ల ద్వారా సులభతరం ఉపయోగించవచ్చని అన్నారు. అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటిస్తూ పౌష్టిక ఆహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని విధినిర్వహణలో సమస్యలు తలెత్తితే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ, స్థానిక సర్పంచ్ మేకల రాధా, డి డబ్ల్యు ఓ ప్రేమలత, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల అమలుతో పేదల జీవితాలలో కాంతి వెలుగులు

**మహిళా సాధికారతకు చిహ్నం మహిళా సమాఖ్య భవనం.**
**ఐక్యత ప్రతిరూపంగా మహిళా సంఘాలు.**
**ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.**
**వ్యాపారాలు చేసే మహిళలకు వడ్డీ లేని రుణాల మంజూరు.**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి.**
**కుటుంబాన్ని పోషించే స్థాయి కి మహిళలు ఎదగాలి.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్) :**ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పేదల జీవితాలలో వెలుగు కాంతులు వెల్లి విరుస్తున్నాయని, మహిళా సాధికారతకు సమాఖ్య భవనాలు చిహ్నాంగా ఉంటాయని, రాష్ట్రంలోని మహిళా సంఘాలు ఐక్యతకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పి వి కన్వెన్షన్ హాలు లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరు అయ్యారు. రాష్ట్ర గీతం తో గ్రామ సభ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి గారి ప్రసంగాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు వెల్లి విరుస్తున్నాయని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ ఇల్లు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 4 లక్షల 70 వేల మహిళా సంఘాల వారికి వడ్డీ లేని రుణాలను అందించి వివిధ వ్యాపారాలు చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, వ్యాపారంలో భాగస్వాములైన మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన మేడారం మహా జాతర సందర్భంగా 560 మంది మహిళలకు 6 వందల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలు అందించగా పక్షం రోజులలోనే మూడు కోట్ల 50 లక్షల రూపాయల ఆదాయాన్ని ఆర్థించారని తెలిపారు. ప్రస్తుత కాలంలో కల్తీ పాలు అమ్మకాలు జరుగుతున్న ఈ సందర్భంలో స్వచ్ఛమైన పాలు అందే విధంగా రానున్న రోజులలో మహిళా సంఘాల వారికి గేదెలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, సేకరించిన పాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో సద్వినియోగం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందని, అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్న పిల్లల కోసం 'తొలి ముద్ద' అనే పేరుతో అల్పాహార పథకాన్ని ప్రభుత్వం త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనుంది తెలిపారు. గతంలో మహిళల సంఘాల సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించుకోవాలంటే సరైన చోటు ఉండేది కాదని, మహిళలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల ద్వారా మహిళా సంఘాలకు భవనాలు నిర్మించడం జరుగుతుందని, నిర్మించే భవనం కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, గ్రామాలలోని వేలమంది మహిళల ఆర్థిక ఎదుగుదలకు, చర్చలకు వేదికగా నిలుస్తుందని రాబోయే కొద్ది నెలల్లోనే ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, మీ అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. పొదుపు సంఘాల మహిళలందరూ భవనాలలో ఆర్థిక లావాదేవీల గురించి చర్చించుకుంటూ మరిన్ని నూతన వ్యాపార యూనిట్లను ప్రారంభించడానికి ముందుకు రావాలని సూచించారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, పొదుపు సంఘాల ద్వారా గ్రూపులుగా ఏర్పడి, ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారాలు స్థాపించాలని, మహిళా సంఘాల సభ్యులకు కుట్టు మిషన్ల శిక్షణ, స్వయం ఉపాధి కోర్సులను, కంప్యూటర్ కోర్సులు కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం వెంకటేపూర్ మండలానికి చెందిన 31 కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు వెంకటాపూర్ గ్రామంలో శెట్టి జయ - సదానందం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి హాజరయ్యారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ అంచనా విలువ రూ.॥ 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణము పనులకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ సుగుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**-నిరుపేద ప్రజలైన అర్హులకు అందేలా చర్యలు**
**-గ్రామ సభలో సర్పంచ్ నరహరి వెంకటరెడ్డి**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా గ్రామస్తుల సమన్వయంతో అర్హులైన నిరుపేద ప్రజలకు అందేలా కృషి చేస్తానని మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొట్లపల్లి గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు అధ్యక్షతన వహించినటువంటి నరహరి వెంకటరెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలకతీతంగా తనను నమ్మి గెలిపించిన ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గ్రామస్తుల సహకారం, అధికారుల అండదండలు, ప్రభుత్వ పెద్దల ఆశీర్వాదాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానన్నారు. తనను నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని గెలిపిస్తానని ఈ సందర్భంగా వారికి హామీనిచ్చారు. గ్రామసభ కార్యక్రమం ప్రారంభం ముందే గ్రామ సభలో ప్రజలతో పాటు ఆయన రాష్ట్ర గీతం తెలంగాణ గేయాన్ని ఆలపించి రాష్ట్రంపై ఉన్న మమకారాన్ని చాటడం గమనార్హం.

# రాష్ట్ర మంత్రి సీతక్క చేతులపై అంబేడ్కర్ 135 వ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ఏటూరు నాగారంలో ఏప్రిల్ 14న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు**
**అంబేడ్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ వాలీబాల్ క్రీడోత్సవాల బాబాసాహెబ్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం ఏటూరు నాగారంలో నిర్వహించే బహిరంగ సభను క్రీడల యొక్క వాల్ పోస్టర్ రాష్ట్ర మంత్రి ములుగు నియోజకవర్గం ఆడబిడ్డ అయినా సీతక్క ములుగు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏటూరు నాగారంలో అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంలో ఏటూరు నాగారంలో భారీ బహిరంగ సభ తో పాటుగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రంలో నలుమూలల ఉండబడిన వాలీబాల్ క్రీడాకారులు ఏప్రిల్ 14 రోజున మీ యొక్క టీములతో ఏటూరు నాగారంలోని వై జంక్షన్ పరిధిలోని క్రీడా మైదానంలోకి ఎంట్రీ చేసుకున్న ప్రతి టీము పూర్తిస్థాయిలో టీములతో ఏప్రిల్ 14వ తేదీ రోజున ఏటూరు నాగారం మైదానములో ఉండాలని కార్యనిర్వహణ కమిటీ పత్రిక ముఖంగా కోరుచున్నారు. ఏటూరు నాగారంలో జరగబోయే అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీలలో ఉండవలసిన నాయకులు మేధావులు విద్యార్థులు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య ములుగు జిల్లా కేంద్రం నుండి కోరడం జరిగింది. వివిధ జిల్లాలలో ఉండబడిన క్రీడాకారులు వారి యొక్క టీము రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఫోన్ నెంబర్ను పత్రికా ప్రకటనలో ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఫోన్ 9492782318 నెంబర్ ద్వారా ఏప్రిల్ 12తేది వరకు ఎంట్రీ ఫీజు చెల్లించాలని కార్య నిర్వహణ కమిటీ కోరినారు.

# ములుగు జిల్లా గట్టమ్మ పరిసర ప్రాంతల్లో- - పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**ములుగు జిల్లా లో -- పేకాట స్థావరాలపై పోలీసుల దాడి**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):**ములుగు గట్టమ్మ పరిసర ప్రాంతల్లో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడి ములుగు ఎస్సై బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. దాడి సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.1200 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పేకాటకు ఉపయోగిస్తున్న సామగ్రిని (పేక ముక్కలు) కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడైనా అక్రమ పేకాట కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని , సమాచార్తరం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ ఉపేందర్ కోరారు. సివిల్ టి జి యస్ పి పోలీసులు పాల్గొన్నారు.

# ప్రగతికి మెట్లు పచ్చని చెట్లు : డీసీ చాముండేశ్వరి




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 2 (పీపుల్స్ న్యూస్) :** ప్రగతికి మెట్లు పచ్చని చెట్లు అని చెట్లను కాపాడుకోవడం వల్ల అవి మనల్ని మన ఆరోగ్యాన్ని పరిసరాలను కాపాడతాయని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు. ఎల్లమ్మ బండ వాటర్ రిజర్వాయర్ వద్ద రాజన్న టీమ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి గురు వారం చెట్లు నాటారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను తొలగించ కుండా జాగ్రత్త గా కాపాడాల న్నారు. ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద అసాంఘిక కార్యకలాపాలు , ఆకతాయిలు తరచూ స్థానికులను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి డిసి దృష్టికి తీసుకెళ్లగా అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి , చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చేయబోతున్నామని రాజన్న టీమ్ వివరించడంతో చెట్లు నాటడం జరిగిందని స్థానిక సమస్యల మీద అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవిని డిసి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, బాబు, రాజు, అరుణ్, ఉప్పల రాజు, హరీష్, శివ, లింగన్న, సుమన్ పలువురు పాల్గొన్నారు

# నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం : ఇండియాపై ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి ప్రశంసలు

**ఉత్తర్‌ప్రదేశ్:** భారత్‌పై ఇరాన్ సుప్రీం లీడర్‌కు ఇండియాలో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి ప్రశం సలు కురిపించారు. నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయమని కొనియాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభలో అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు. ఈ క్రమంలో విలేకరులలో మాట్లాడుతూ భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు.'ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారు'దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారని అబ్దుల్ మజీద్ హకీం వ్యాఖ్యానించారు. అయతుల్లా ఖమేనీ సంతాప సభకు భారత ప్రజలు స్వేచ్ఛతో వచ్చారని తెలిపారు. ఈ ప్రజలను ఎవరూ బలవంతం చేయలేదన్నారు. ఇది నమ్మకానికి, మానవత్వానికి, నైతికతకు భారత్ నిలయమని తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు.ఖమేనీ సంతాప సభలో పాల్గొన్న అబ్దుల్ మజీద్

ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడులే పశ్చిమాసియా సంఘర్షణకు దారితీశాయి. అయితే అయతొల్లా అలీ ఖమేనీ మృతికి వ్యతిరేకంగా భారత్‌లోని పలు ప్రాంతాల్లో షియా ముస్లింలు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజాగా యూపీలోని లఖ్‌నవూలో అయతొల్లా ఖమేనీ సంతాప సభను ఏర్పాటు చేయగా, అందులో ఇరాన్ సుప్రీం లీడర్‌కు భారత్‌లో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత్‌పై ప్రశంసలు కురిపించారు.

అమెరికా–ఇజ్రాయెల్ కలిసి అకారణంగా ఇరాన్‌పై దాడులు : మొజ్తబా ఖమేనీ

మరోవైపు, పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రతరమవుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కీలక ప్రకటన చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని కోరారు. తమ దేశంపై అమెరికా–ఇజ్రాయెల్ అకారణంగా దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే ఆ రెండు దేశాలు ఇరాన్‌పై కొనసాగిస్తున్న నీచమైన, దురాక్రమణ దాడులపై మండిపడ్డారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మొజ్తబా ఖమేనీ సందేశం ఇచ్చారు. దీన్ని ఇరాన్ ప్రభుత్వ రంగ మీడియాలో ప్రసారం చేశారు.'ఆ దాడులతో ఇరాన్‌లో పర్యావరణం కూడా దెబ్బతింది'యూఎస్– ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణం కూడా దెబ్బతిందని మొజ్తబా ఖమేనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశ అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అభివృద్ధిని విస్తరించడం, ఇరాన్ ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్ అంతకుముందు జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్‌తో యుద్ధం గురించి అమెరికా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న రెండు, మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్లు ప్రకటించారు. ఇరాన్ కీలక నాయకత్వం అంతమైందని చెప్పారు. ఆ దేశ నేవీ, ఎయిర్‌ఫోర్స్ తుడిచిపెట్టుకుపోయాయని వెల్లడించారు. ఇరాన్ తమతో ఒప్పందానికి రావాలని, లేకపోతే ఆ దేశాన్ని రాతియుగానికి తీసుకెళ్తామని వార్నింగ్ ఇచ్చారు.



ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగే పరిస్థితి లేదని, ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కొనసాగుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తి చేసే దిశగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోయిందని, వారి సైనిక సామర్థ్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని చెప్పారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు వీల్లేదని అన్నారు. ఇరాన్ చమురును లక్ష్యంగా చేసుకొని ఇప్పటివరకు తాము దాడి చేయలేదని తెలిపారు. కానీ, అవసరమైతే తాము వాటిని కూడా లక్ష్యంగా చేసుకుంటామన్నారు. అమెరికా భద్రత కోసమే ఈ ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ప్రారంభించామని, యూఎస్‌ను అంతం చేయాలని ఇరాన్ కోరుకుంటోందని విమర్శించారు.

# ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా నితీష్ ప్రమాణం.

**బిహార్:** బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఈ నెల 10న ప్రమాణ స్వీకారం చేస్తారు. నితీష్ కుమార్‌తోపాటు కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ అదే రోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. రాజ్యసభలో ప్రమాణానికి ఈ నెల 9న నితీష్ ఢిల్లీ వెళ్తారు. ఏప్రిల్ 10న ప్రమాణం అనంతరం, ఏప్రిల్ 12న బిహార్ రాజధాని పాట్నాకు తిరిగొస్తారు. ఆ తర్వాత ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేస్తారు.ఆలోపు కొత్త సీఎంను ఎన్నుకుంటారు. కొత్త సీఎం ఆధ్వర్యంలో బిహార్ నూతన ప్రభుత్వం ఈ నెల 14న కొలువుదీరే అవకాశం ఉంది. నితీష్ సీఎం పదవి నుంచి తప్పుకోనున్నప్పటికీ, ఆయన భద్రత విషయంలో మాత్రం రాజీపడటం లేదు. రాష్ట్ర హోం శాఖ ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. నితీష్ రాజ్యసభ ఎంపీ అయినప్పటికీ, ఆయనకు సీఎంలకు ఇచ్చే జడ్ సెక్యూరిటీని కొనసాగించాలని నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై స్పెషల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదేశాలు జారీ అయ్యాయి. జేడీయూ చీఫ్‌గా ఉన్న నితీష్ తన సీఎం పదవికి రాజీనామా చేయడం ఆయన పార్టీ వర్గాల్లో కొంత గందరగోళానికి దారితీసింది. ఇక, నితీష్ తర్వాత ఎవరు సీఎం పదవి చేపడతారు



అనే చర్చ కొనసాగుతోంది. ఈ విషయంలో ఎన్‌డీయే కూటమిగా ఉన్న ప్రభుత్వంలో బీజేపీ అభ్యర్థి సీఎం అవుతారని సమాచారం. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న సామ్రాట్ చౌదరి (బీజేపీ) సీఎం రేసులో ముందున్నారు.అలాగే, కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ పేరు కూడా వినిపిస్తోంది. త్వరలో బీజేపీ కార్యనిర్వాహక సమావేశం అనంతరం సీఎంను ఎన్నుకునే అవకాశం ఉంది. కేంద్ర బీజేపీ నాయకుల సూచన మేరకే రాష్ట్రంలో నిర్ణయాలుంటాయి. బీజేపీ గతంలో ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉంది. 20 ఏళ్లుగా కూటమిలో ఉన్నా ఎప్పుడూ నేరుగా అధికారం చేపట్టలేదు. ఈసారి మాత్రం నితీష్ స్థానంలో బీజేపీ అభ్యర్థి సీఎం పదవి చేపట్టబోతున్నారు. ఇక, జేడీయూ కూడా వీలైనన్ని ఎక్కువ మంత్రి పదవులు దక్కించుకోవాలని చూస్తోంది.

# ఢిల్లీ కోర్టు జడ్జి నోట 29 అక్షరాల మాట.. అర్థం కోసం ఇంటర్నెట్‌లో జోరుగా సెర్చింగ్..

**ఢిల్లీ :**కోర్టు జడ్జి (గురువారం ఓ కేసు తీర్పులో ఏకంగా 29 అక్షరాల పొడవైన పదాన్ని ఉపయోగించారు. ఈ పదం అర్థం ఏమిటా అని నెటిజన్‌లు ఇంటర్నెట్ లో జోరుగా వెతుకుతున్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ (పై దాఖలైన పరువునష్టం కేసు విచారణ సందర్భంగా ఢిల్లీ కోర్టు న్యాయమూర్తి ఉపయోగించిన ఆ ఇంగ్లిష్ పదం ఇప్పుడు తెగ ట్రెండ్ అవుతోంది. ఆ పదమే ఈ పదాన్ని చూసి ఆశ్చర్యపోయిన నెటిజన్‌లు దాని అర్థమేంటీ..? ఎలా పలకాలి..? ఎక్కడ ఉపయోగిస్తారని నెట్టింట వెతుకుతున్నారు. ఇంతకీ ఆ పదం ఏంటి..? దాని అర్థం ఏంటి..? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..నిర్మలా సీతారామన్‌పై ఆమ్‌ఆద్మీ పార్టీ నేత సోమనాథ్ భారతి భార్య లిపికా మిశ్రా గతంలో పరువునష్టం దావా వేశారు. 2024 ఎన్నికల సమయంలో ఓ మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. తమ వైవాహిక విభేదాలను ప్రస్తావిస్తూ పరువుకు భంగం కలిగేలా మాట్లాడారని దావాలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు కొట్టేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ..



'ఫ్లాక్సినాసినిహిలపిలఫికేషన్ ()' అనే పదాన్ని ప్రయోగించారు. లిపికా మిశ్రా ఆరోపణల్లో నిజం లేదని, ఈ పిటిషన్‌కు ఎలాంటి అర్హత లేదని జడ్జి అన్నారు.కాగా ఈ అనే పదాన్ని ఏదైనా ఒక విషయాన్ని నిరుపయోగమైనదిగా పరిగణించే సమయంలో ఉపయోగిస్తారు. అంటే ఆ విషయం అంతగా విలువలేనిదని, పనికిరానిదని అర్థం. లాటిన్ మూలాల నుంచి ఈ పదం వచ్చింది. ఖీశ్రీశీఎఎఱ, అనే నాలుగు పదాలను కలిపి దీన్ని రూపొందించారు. వీటన్నింటి అర్థం 'విలువ లేదు' అని..! అయితే చూడటానికి చాలా పొడవుగా.. పలకడానికి చాలా క్లిష్టంగా ఉండటంతో రోజువారీ సంభాషణల్లో దీన్ని ఎక్కువగా ఉపయోగించడం లేదు. మరి ఇంకెందుకు ఆలస్యం..? ఈ పదాన్ని మీరూ ఓసారి పలికి చూడండి..

# న్యాయాధికారులనే నిర్బంధిస్తారా బంగాల్ ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం

ఎస్ఐఆర్ వీధుల్లో భాగంగా బంగాల్‌లోని మాల్దా జిల్లాలో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి అని ధర్మాసనం అభివర్ణించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్? మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎమ్ పంచోలీతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. బంగాల్‌లో శాంతిభద్రతల వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఈ ఘటనపై తగిన వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ చేశారు. ముగ్గురు మహిళలు సహా ఏడుగురు న్యాయాధికారులను కొన్ని అసాంఘిక శక్తులు నిర్బంధించాయని, ఈ అర్ధరాత్రి వరకు తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాల్సి వచ్చిందని సీజేఐ తెలిపారు.ఇది న్యాయాధికారులను భయపెట్టడమే కాకుండా కోర్టు అధికారాన్ని నేరుగా సవాలు చేయడమేనని ధర్మాసనం పేర్కొంది. న్యాయాధికారులపై మానసిక దాడులకు పాల్పడేందుకు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని తేల్చిచెప్పింది. జ్యుడీషియల్ అధికారుల భద్రత




కల్పించడంతో పాటు ఎస్?ఐఆర్? ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎన్ఐఏ విచారణ కోరేందుకు ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది."జ్యుడీషియల్ అధికారుల మనోధైర్యాన్ని దెబ్బకొట్టి ఎస్?ఐఆర్? ప్రక్రియను ఆపేందుకు కుట్రపూరితంగా ఈ ఘటనకు పాల్పడ్డారు. ఆందోళనకారుల ఘెరావ్ గురించి మధ్యాహ్నమే సమాచారం అందినా, రాష్ట్ర అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సాయం కోసం స్వయంగా కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్, రాష్ట్ర హోం సెక్రటరీ, డీజీపీకి ఫోన్ చేయాల్సి వచ్చింది. వారి నుంచి ఆదేశాలు అందినా జిల్లా సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లలేదు. రాత్రి 11 గంటల వరకూ వారికి ఎలాంటి సాయం అందలేదు. ఈ ఘటనలో రాష్ట్ర అధికారుల ప్రవర్తన అత్యంత బాధాకరం. ఇది కోర్టు అధికారాన్ని సవాల్ చేసినట్లే. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి మేం ఎన్నటికీ అనుమతించబోం. బంగాల్‌లో ప్రతి ఒక్కరూ రాజకీయ భాషే మాట్లాడుతున్నారు. తప్పు ఎవరు చేస్తున్నారో మాకు తెలియదను కుంటున్నారా? ఈ ఘటనను నేను తెల్లవారుజామున 2 గంటల వరకు పర్యవేక్షిస్తూనే ఉన్నా. ఇది చాలా దురదృష్టకరం.''--సుప్రీంకోర్టు నలేం జరిగిందంటే?బంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సర్వే)పేరుతో పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ మాల్దా జిల్లాలో ఆందోళనకారులు బుధవారం ఆందోళనకు దిగారు. మొదట న్యాయాధికారులతో సమావేశం కావాలని నిరసనకారులు కోరారు. అందుకు అనుమతి నిరాకరించడంతో నిన్న సాయంత్రం 4 గంటల సమయంలో కార్యాలయం చుట్టూ చేరి అధికారులను నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని జ్యుడీషియల్ అధికారులను సురక్షితంగా కాపాడారు. అడ్డుకున్న చేయడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి.అధికారులను రక్షించిన తర్వాత కూడా జాతీయ రహదారిపై దిగ్బంధం కొనసాగింది. అనంతరం అదనపు జిల్లా మేజిస్ట్రేట్ సంఘటనా స్థలానికి చేరుకుని నాలుగు రోజుల్లోగా అర్హులైన ఓటర్ల పేర్లను తర్వాతే పరిస్థితి సద్దుమణిగింది. ఆ హామీ తరువాత నిఆందోళనలను విరమించుకున్నారు. నివేదిక కోరిందని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇదిలా ఉండగా బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది..

# పట్టభద్రులందరికీ ఉద్యోగాలు, యువతకు వడ్డీ లేని రుణాలు'- కేరళ మేనిఫెస్టో రిలీజ్

**కేరళం:** 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార ఎల్‌డీఎఫ్– విపక్ష యూడీఎఫ్ కూటములు తమతమ మేనిఫెస్టోను విడుదల చేశాయి. కోజికోడ్‌లో నిర్వహించిన ఎన్నికల కార్యక్రమం నుంచి ముఖ్యమంత్రి పినరయి విజయన్ తమ కూటమి లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు. మొత్తం 60 పాయింట్లతో రెండు వాల్యూమ్‌లుగా డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు, సంక్షేమం, అభివృద్ధే అజెండాగా ముందుకెళ్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళా సాధికారతకు తమ పార్టీ ప్రాధాన్యతను కొనసాగిస్తుందని, ఈ సందర్భంగా కుటుంబశ్రీ పాత్రను ముఖ్యమంత్రి విజయన్ ప్రముఖంగా ప్రస్తావించారు.

ఎల్‌డీఎఫ్ మేనిఫెస్టోలో కీలక అంశాలు

సంక్షేమ పింఛన్లు రూ. 3,000కు పెంపు



వృద్ధులకు, మంచానపడిన రోగులకు మెరుగైన సంరక్షణప్రస్తుత విద్యా సంవత్సరంలో 60,000 మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంరాష్ట్రంలోని పట్టభద్రులందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని హామీయువతను వ్యాపారాల్లో ప్రోత్సహించేందుకు వడ్డీ లేని రుణాల మంజూరు50 శాతం ఉద్యో గాలను మహిళలకు కేటాయిస్తాంపుఐదేళ్లలో పారిశ్రామిక రంగంలో రెండు లక్షల కోట్ల పెట్టుబడిసార్వత్రిక ఆరోగ్య సంరక్షణ పథకం – అపరిమిత వైద్య ప్రయోజనాలు అందించడంఎ రసత్వ చట్టంపై ఉన్న ఆందో ళనలను పరిష్కరించడానికి నివాసయో గ్యతా కార్డుల జారీపాత్రికేయుల సంక్షేమ నిధి – పాత్రికేయులకు పింఛనుఐదేళ్లలో శబరిమల మాస్టర్ ప్లాన్ పూర్తిఇడుక్కి, వయనాడ్, కాసరగోడ్, కుట్టనాడ్ మరియు తీర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు కొనసాగింపుతిరువనంతపురం, కోజికోడ్ నగరాల్లో మెట్రో జీతభత్యా లు, పెన్షన్లకు సంబంధించిన సంస్కర ణల అమలుఅన్ని రేషన్ దుకాణాలను 'ఖ స్టోర్స్'గా మార్చే ప్రణాళికప్రతి వార్డులోనూ 'ఫిట్‌నెస్ సర్కిల్స్' ఏర్పాటు. ప్రతీ ఇంటి నుంచి 30 నిమిషాల పరిధిలో ఒక ఆటస్థలం, పార్కు లేదా జిమ్ ఏర్పాటువిద్యుత్ రంగంలోకు ఉచిత ప్రయాణం, సంక్షేమ పింఛన్లను రూ. 3,000కు పెంచడం, కాలేజీలకు వెళ్లే విద్యార్థినిలకు నెలకు రూ. 1,000 ఆర్థిక సహాయం అందించడం వంటి హామీలను ఇచ్చింది. ఈ మేరకు గురువారం మేనిఫెస్టోను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.యూడీఎఫ్ మేనిఫెస్టో కీలక అంశాలుచేస్తోంది. ఇక పదేళ్ల నిరీక్షణకు తెరదించి ఈసారి ఎలాగైనా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఉవ్విళ్లూరుతోంది. ఇటీవల తిరువనంతపురం కార్పొరేషన్ విజయంతో జోష్?లో ఉన్న బీజేపీ ఈ ఎన్నికల్లో మెరుగైన ప్రదర్శన చేయాలని ఆశిస్తోంది. 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ఒకే విడతగా ఈనెల 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 04న ఫలితాలు వెల్లడించనున్నారు.

# ప్యాక్ కార్యాలయాలలో ఈడీ సోదాలు.. బెంగాల్ బొగ్గు స్మగ్లింగ్ కేసు

**బెంగాల్ :** రాజకీయ కన్సల్టెన్సీ ఐప్యాక్ కార్యాలయాల్లో గురువారం దర్యాప్తు సంస్థ ఈడీ సోదాలు () చేపట్టింది. పశ్చిమ బెంగాల్ బొగ్గు స్మగ్లింగ్ కేసుకు సంబంధించి ఈ తనిఖీలు నిర్వహిస్తున్నది. హైదరాబాద్ , బెంగళూరు (), ఢిల్లీ () ల్లోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఏకకాలంలో అధికారులు సోదాలు చేపడుతున్నారు.ఈ కన్సల్టెన్సీ డైరెక్టర్లలో ఒకరైన రిషిరాజ్ సింగ్‌కు చెందిన ప్రాంగణంపై కూడా దర్యాప్తు సంస్థ దృష్టిసారించింది. బొగ్గు స్మగ్లింగ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కొంతకాలంగా సోదాలు జరుగుతున్నాయి. కొన్ని నెలల క్రితం బెంగాల్‌లో జరిగిన ఈ రైడ్స్ చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. సోదాలు జరుగుతున్న సమయంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఐప్యాక్ చీఫ్ ఇంటికి వెళ్లారు.ఆ సమయంలో ఆయన ఇంటిపై కూడా తనిఖీలు జరగడం గమనార్హం.




సోదాల సమయంలో బెంగాల్ ప్రభుత్వం నుంచి ఆటంకాలు ఎదురయ్యాయని ఈడీ ఆరోపించింది. ఆ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. ఇదిలావుంటే 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత నుంచి టీఎంసీతో కలిసి ఐప్యాక్ పనిచేస్తోంది. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.

# ఆప్ రాజ్యసభ డిప్యూటీ లీడర్‌గా



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ సభ్యుడైన రాఘవ్ చద్దా పై ఆ పార్టీ చర్యలు చేపట్టింది. 2023 నుంచి రాజ్యసభలో ఉప నేతగా ఉన్న ఆయనను ఆ పదవి నుంచి తొలగించింది. పంజాబ్ ఎంపీ అశోక్ మిట్టల్‌ను రాజ్యసభలో ఆప్ డిప్యూటీ లీడర్‌గా ఆ పార్టీ నియమించింది. ఈ మార్పునకు సంబంధించి అధికారిక లేఖను రాజ్యసభ సచివాలయానికి ఆప్ పంపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే సభలో మాట్లాడటానికి రాఘవ్ చద్దాకు సమయం కేటాయించకూడదని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది.

# కుమారుడి ఆరోగ్యం కోసం.. కుమార్తెను నరబలి ఇచ్చిన తల్లి

**రాంచీ:** ఒక తల్లి దారుణానికి పాల్పడింది. కుమారుడి ఆరోగ్యం కోసం కన్న కుమార్తెను నరబలి ఇచ్చింది. ప్రియుడు, మంత్రగత్తెతో కలిసి కూతుర్ని చంపింది. తాంత్రిక పూజల కోసం కన్య రక్తం కావాలన్న మంత్రగత్తె బాలిక ప్రైవేట్ భాగంలో కర్రను చొప్పించింది. జార్ఖండ్‌లోని హజారీబాగ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మార్చి 24న కుసుంభ గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలిక అదృశ్యమైంది. మరునాడు స్థానిక స్కూల్ వెనుక ఉన్న వెదురు తోటలో ఆమె మృతదేహం లభించింది.కాగా, శ్రీరామనవమి ఊరేగింపు



తర్వాత తన కుమార్తె కనిపించలేదని బాలిక తల్లి అయిన 35 ఏళ్ల రేష్మి దేవి పోలీసులకు చెప్పింది. ధనేశ్వర్ పాశ్వాన్, అతడి స్నేహితులు తన కూతురిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేసింది. దీంతో పోలీసులు తొలుత వారిపై పోక్సో చట్టంతో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.మరోవైపు మార్చి 26న జార్ఖండ్ డీజీపీ, హజారీబాగ్ ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు పరిశీలించిన పోలీసులు, మూఢనమ్మకం కారణంగా తల్లి తన కుమార్తెను నరబలి ఇచ్చినట్లు దర్యాప్తులో తెలుసుకుని షాక్ అయ్యారు.కాగా, ఆ గ్రామానికి చెందిన 55 ఏళ్ల శాంతి దేవి, క్షుద్రపూజలు చేసే మంత్రగత్తెగా పేరుపొందింది. మానసిక, శారీరక అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడి బాగు కోసం ఆ తాంత్రికురాలిని మూడు నెలలుగా రేష్మి దేవి సంప్రదిస్తున్నది. రామ నవమి సమయంలో దుర్గాష్టమి రోజున కన్యను నరబలి ఇస్తే ఆమె కుమారుడి అనారోగ్యం నయమవుతుందని, కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయని శాంతి దేవి నమ్మించింది. నరబలి కోసం సొంత కుమార్తెను తీసుకురావాలని రేష్మి దేవిని ఆమె ప్రేరేపించింది.

# జగన్.....చపలచిత్త రాజకీయాలు !

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసన మండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తప్పుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో



జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫ్యూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

# చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

## డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి

**వరంగల్,ఏప్రిల్2:** చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ.125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ.15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్కరోజు చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియులు నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చేసారు. దీంతో వీరు కూడా ధరలు పెంచి అమ్మారు. నాటు కోడి రేటు ఎక్కువగా ఉంటుంది కనుక సాధారణ రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువగా ఉంటాయి. నాటు కోళ్లను ఇష్టపడేవారు మాత్రమే వీటిని కొనుగోలు చేస్తారు. బంద్‌తో నాటు కోళ్ల పెంపకం దారులు వీటిని మార్కెట్‌కు తరలించారు. సాధారణ ధరకన్నా కాస్త ఎక్కువైనా కొనుగోలు చేశారు. చికెన్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్టు మాంసం విక్రయదారులు తెలిపారు. బుధవారం నుంచి చికెన్ సెంటర్ల బంద్ జరుగుతున్న దృష్ట్యా ముందే మేల్కొన్న



మాంసం విక్రయదారులు కాస్త ఎక్కువగానే జీవాలను కోసి ఉదయం నుంచే సిద్ధంగా ఉంచారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు. చికెన్ సెంటర్ల బంద్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధర్నాలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చికెన్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసు కోవాలని, విధాన పరంగా చికెన్ ధరలు, కమీషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని, చిల్లర చికెన్ వ్యాపారులు లేకుండా చేయాలని పౌల్ట్రీ కంపెనీలు చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.


# క్యాటరింగ్ పేరుతో దగుల్బాజీ పనులు



## ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్2:** చేసేది క్యాటరింగ్ పనే ఐనా..చాటుమాటుగా కంత్రీ పనులు చేస్తున్నాడో కేటుగాడు. ఫంక్షన్లకు క్యాటరింగ్ ఫుడ్ సప్లై చేస్తూ.. ముందుగా మాట్లాడుకున్న దాని కంటే అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నాడు. ఎందుకుని ప్రశ్నిస్తే ఫంక్షన్లో దొంగచాటుగా మహిళల ఫొటోలు తీసి.. మార్ఫింగ్ చేసి వేధిస్తున్నాడు. సికింద్రాబాద్ అడ్డాగా క్యాటరింగ్ చాటున కంత్రీ పనులకు పాల్పడుతున్న కేటుగాడిని పోలీసులు పట్టుకున్నారు . సికింద్రాబాద్ పరిధిలోని మోండా మార్కెట్‌కి చెందిన వన్నూరు స్వామి అలియాస్ అంజి కిరణ్ స్థానికంగా క్యాటరింగ్ బిజినెస్ చేస్తున్నాడు. మీటింగ్‌లు, ఫంక్షన్లకు ఫుడ్ సప్లై చేయడమే కాకుండా, వడ్డించేందుకు క్యాటరింగ్ బాయ్స్‌ను కూడా సప్లై చేస్తుంటాడు. మోండా మార్కెట్‌లో నివసిస్తున్న ఓ వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ కోసం అంజి కిరణ్ వద్ద క్యాటరింగ్ ఆర్డర్ ఇచ్చాడు. ఆర్డర్ బుకింగ్ సమయంలోనే ప్లేట్ భోజనానికి ఎంత ఛార్జ్ అవుతుంది? ఎన్ని ప్లేట్లు తెస్తారు? ఎంతమంది క్యాటరింగ్ బాయ్స్ వస్తారు? వాళ్లకు ఎంత ఇవ్వాలి? అనేది మాట్లాడుకున్నారు. తీరా ఫంక్షన్ ముగిసిన తర్వాత అంజి కిరణ్ అదనంగా బిల్లు వేశాడు. ఏవేవో ఛార్జీల పేరుతో అదనంగా డబ్బులు డిమాండ్ చేశాడు. ఎందుకు ఇవ్వాలి అని అడిగితే గొడవ పెట్టుకున్నాడు. అసభ్యంగా దూషించాడు. ఫంక్షన్ జరుగుతున్న సమయంలో ఫంక్షన్‌కి అటెండ్ అయిన మహిళల ఫొటోలు తీశానని? వాటిని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్‌మెయిలింగ్‌కి దిగాడు. దీంతో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. అంజి కిరణ్‌పై ఫిర్యాదు చేశారు. వన్నూరు స్వామి అలియాస్ అంజి కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు పోలీసులు. ఇదే తరహాలో పలుచోట్ల బెదిరింపులకు, వేధింపులకు, బ్లాక్‌మెయిలింగ్‌కు దిగినట్లు గుర్తించారు పోలీసులు. గతంలో ఇలాంటివే రెండు కేసులు కూడా నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. అంజి కిరణ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# బసిరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం



## ఐదేళ్ల చిన్నారి దారుణ హత్య

## చంపి చెరువు కట్టపై పడేసిన దుర్మార్గులు

**నారాయణపేట,ఏప్రిల్2:** జిల్లాలోని బసిరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం నెలకొంది. కేవలం ఐదు సంవత్సరాల వయసున్న చిన్నారి తేజశ్రీని గుర్తు తెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. డెడ్ బాడీని చెరువు కట్టపై పడేశారు. ఈ ఘటనతో ఒక్కసారిగా గ్రామంలో కలకలం రేగింది. చిన్నారి డెడ్ బాడీని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నారాయణపేట జిల్లా బసిరెడ్డిపల్లికి చెందిన అంజి, శిరీష దంపతులకు ఇద్దరు సంతానం. ఒక పాప, ఒక బాబు ఉన్నారు. తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. వారి వెంట బాబును తీసుకెళ్లారు. ఐతే కూతుర్ని మాత్రం వారి తల్లిదండ్రుల దగ్గర ఉంచేశారు. దాంతో అవ్వా తాత.. చిన్నారి తేజశ్రీని జాగ్రత్తగా చూసుకుంటున్నారు. మరోవైపు చిన్నారి తేజశ్రీ కూడా అవ్వా, తాత దగ్గర బాగానే పెరుగుతోంది. రోజూ అంగన్‌వాడీకి వెళ్లడం.. తర్వాత తోటి పిల్లలతో ఆడుకుంటూ ఉండేది. అంతా బాగుంది అనుకున్న తరుణంలో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఎండా కాలం కావడంతో గ్రామాల్లో ఆరుబయట నిద్రించడం ఆనవాయితీ. రాత్రి అవ్వ తాతతో కలిసి తేజశ్రీ బయట నిద్రించింది. కానీ అర్ధరాత్రి సమయంలో అమ్మాయి వారి పక్కలో లేకపోవడంతో వృద్ధ దంపతులు కంగారు పడ్డారు. గ్రామస్థుల సహాయంతో గ్రామంలో వెతుకగా చెరువు కట్టపై చిన్నారి విగతజీవిగా పడి ఉంది. అది చూసిన గ్రామస్తులు హుటాహుటిన నారాయణపేట రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసు జాగిలాలతో సంఘటన స్థలాన్ని పరీక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

## వాడపల్లిలో వైభవంగా

# ఉత్సవాలు

## - భారీగా హాజరైన భక్తులు

**కోనసీమ,ఏప్రిల్2:** కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తెప్పోత్సవం నిర్వహించారు. భక్తి, శ్రద్ధల సమ్మేళనంగా తెప్పోత్సవం కొనసాగింది. విశేష పూజలతో పాటు, కన్నుల పండుగగా జరిగింది. వేకువజామున ఆలయ అర్చకుల మేల్కొలుపుతో ప్రారంభమైన ఈ మహోత్సవంలో గౌతమి గోదావరి పవిత్ర జలాలను తెచ్చి స్వామివారికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిత్యార్చన, నిత్య హోమాలు, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం వంటి వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారు అమ్మవార్లకు విశేష పూజారి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయింది. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. విశేష సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రధాన హోమం అనంతరం స్వామివారిని సన్నాయి మేళాల నడుమ రాత్రి గౌతమి గోదావరి తీరం వైపు తీసుకెళ్లి, అంగరంగ వైభవంగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. నది మధ్యలో సాగిన ఈ తెపోత్సవం భక్తులకు కనుల విందుగా మారి, హృదయాలను భక్తి పరవశంలో ముంచెత్తింది. స్వామివారి కోసం ప్రత్యేకంగా విద్యుత్ పూల అలంకరణలతో రూపొందించిన తెప్ప అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. గోదారమ్మ ఒడిలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అందరిని మంత్రముగ్ధులను చేసింది. ఈ పవిత్ర వేడుకల్లో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా విశేషమైన ఏర్పాట్లు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు నృత్య ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, కోలాటాలు నిర్వహించారు. సమీప ప్రాంతాలు నుంచే కాకుండా సుదీర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఈ కార్యక్రమాలు ఆనందాన్ని, ఉల్లాసాన్ని నింపడంతో పాటు భక్తిని కూడా పెంపొందించాయి. భక్తుల గోవింద నామస్మరణల మధ్య సాగిన ఈ మహోత్సవం కోనసీమ ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలిపింది.

## విజయ సూత్రాలు

మంచి వ్యక్తులు ఆనందాలను..
చెడ్డ వారు చేదు అనుభవాలను..
దుర్మార్గులు గుణపాఠాలను..
సుగుణవంతులు తీపి జ్ఞాపకాలను..
మన అనుమతి లేకుండానే ఇస్తారు
ఏది, ఎంత తీసుకోవాలో నిర్ణయించుకో
మన నిర్ణయాలే గెలుపు సూత్రాలు !

వెలుతురు వెంట చీకటి..
సుఖాల వెనుక దుఃఖాలు..
మంచి తోడుగా చెడు..
పగలు తర్వాత రాత్రి..
సాఫల్యం వెంట వైఫల్యం..
ఆనందం వెంట విచారం..
రావడం ఓ శాశ్వత జీవన సూత్ర !

నీకు తత్సమానమైన వారు..
ఈ లోకంలో మరొకరు ఉంటారా
నీవు ఎవరి కన్న తక్కువ కాదు..
ఎవరూ నీకన్నా ఎక్కువ కాదు
ఎవరూ మన వెంట సదా రారు

ఒంటరిగా వచ్చి ఒంటరిగా పోతాం
నీ ప్రయాణం కేవలం నీదే సుమా !

సాయం చేసిన వారిని మరువకు
నమ్మిన వారిని మోసం చేయకు
మేలు చేసిన వారికి కీడు చేయకు
ఊతకర్ర అయిన వారి కాళ్ళు విరవకు
చేయూత నిచ్చిన చేతు నరకకు
దుర్మార్గులకు దూరంగా జరుగు
గుణవంతుల దరికి చేరడం నేర్చుకో !

జింక, సింహం పరు పందెంలో..
ఎక్కువ సార్లు జింకే గెలుస్తుంది
జింక బలమైన జంతువేం కాదు
ప్రాణం కోసం జింక పరుగిడుతోంది
ఆ పూట ఆకలి తీర్చుకోవడానికే ..
సింహం పరుగిడుతుంది కదా
ప్రతి ప్రయత్నం చివరిదని తలుచు !

మధుపాళీ

## వెంకట్ కిరణ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ ఏప్రిల్ 3** పెనుగంచిప్రోలు మండలం వెంగ నాయకుని పాలెం గ్రామం శ్రీ పంచ ముఖేశ్వర స్వామి వారి సన్నిధానంనందు మండల కార్మిక విభాగ అధ్యక్షులు మోరుబోయిన వెంకటేశ్వర రావు-మల్లేశ్వరి కుమారుడు వెంకట్ కిరణ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, రాష్ట్ర ఎం.పీ.పీల సంఘం అధ్యక్షులు మార్కాపూడి గాంధీ, వెంగనాయకుని పాలెం, వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరుద్ర నరసింహారావు, పొన్నం వెంకటేశ్వరరావు, వెంకటాపురం, సుబ్బయిగూడెం, కొల్లికొల్ల గ్రామ సర్పంచులు కూచి నరసయ్య, పాపినేని వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ కిషోర్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా బీసీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి కోనంగి ముక్కంటి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కీసర లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## జగ్గయ్యపేట పట్టణంలో రూ. 9,50,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)







**ఎన్టీఆర్ ప్రతినిధి ఏప్రిల్ 3** జగ్గయ్యపేట పట్టణంలోని వివిధ వార్డుల కు చెందిన పలువురు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న విషయం శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే , తమ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తులు పంపించారు. దీనితో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 15 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 9,50,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , శ్రీరాం చిన్నబాబు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న కూటమీ నాయకులు పాల్గొన్నారు.

## వేదాద్రి గ్రామంలో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 3** జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్రీకారం చుట్టారు. డీఎల్ఎఫ్ నిధుల ద్వారా లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం వరకు రూ. 1.50 లక్షల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 30 లక్షల వ్యయంతో చేపట్టబోయే డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఇంకా గ్రామంలో ఇప్పటికే రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన డ్రైనేజీలు మరియు సిమెంట్ రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు స్థానిక నాయకులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీస్తు శిలువ వేయబడటం, మరణానికి ప్రతీక - గుడ్ ఫ్రైడే

### (03 ఏప్రిల్ "గుడ్ ఫ్రైడే" సందర్భంగా)

05 ఏప్రిల్ 2026 నాడు ఈస్టర్ జరుపుకోవడం, ఆ పండుగకు ముందు వచ్చే శుక్రవారం, అనగా 03 ఏప్రిల్ రోజున ప్రపంచవ్యాప్తంగా 'గుడ్ ఫ్రైడే'ను జరుపుకుంటారు. క్రైస్తవ మతంలో గుడ్ ఫ్రైడేకు ప్రత్యేక స్థానం ఉంది. యేసు క్రీస్తు శిలువ వేయబడడం, మరణాన్ని స్మరించుకోవడం క్రైస్తవ మతంలో అత్యంత ముఖ్యమైన గడియలుగా గుడ్ ఫ్రైడేను జరుపుకొంటారు. శిలువపై ఏసు పడిన బాధలకు, ఆయన మరణానికి ప్రతీకగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాసాలు, మౌన వ్రతాలు, ధ్యానాల ద్వారా ప్రభువును స్మరించుకుంటారు. దుఃఖం, పశ్చాత్తాపం, స్మరణలకి సంబంధించిన ఒక గంభీరమైన రోజుగా పాటించడం కొనసాగుతున్నది. యేసు క్రీస్తు త్యాగం, విమోచన, క్షమాపణ, నిరీక్షణలను గుడ్ ఫ్రైడే తెస్తుందని క్రైస్తవ మతస్థులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. దీనినే దుఃఖకరమైన శుక్రవారం"గా కూడా భావిస్తారు.

గుడ్ ఫ్రైడే ఉత్సవం కాదు, బాధలకు చిహ్నం:

"గుడ్ ఫ్రైడే"లోని 'గుడ్' అనే పదం సంతోషానికి సంబంధించినది కాదు. ఇది మానవాళి కోసం క్రీస్తు పడిన బాధలకు చిహ్నంగా, పవిత్ర వారంలో ఒక భాగంగా తీసుకోవాలి. దీని తర్వాత వచ్చే ఈస్టర్ సండే పండుగ యేసు పునరుత్థాన వేడుక వస్తుంది. గుడ్ ఫ్రైడే రోజు ఉత్సవాలు ఉండవు, దానికి బదులుగా వినయం, ప్రార్థన, ఉపవాసాలతో ఆధ్యాత్మిక చింతనతో పాటిస్తారు. గుడ్ ఫ్రైడే అనేది దుఃఖం, ప్రార్థనల రోజు కాగా, ఈస్టర్ అనేది ఆనందం, ఆశల పండుగ.

గుడ్ ఫ్రైడే రోజున క్రీస్తు శ్రమల వృత్తాంతాన్ని చదవడం, శిలువను ఆరాధించడం, దివ్య సత్ప్రసాదం స్వీకరించడం, ప్రత్యేక చర్చి సేవలు, మూడు గంటల పాటు ప్రత్యేక నిశ్శబ్ద ప్రార్థనలు, ధ్యానాలు, విషాద గీతాల ఆరాధనలు, సాదా బలిపీఠ అమరికలు వంటివి చేర్చబడతాయి.

మానవాళి జీవితాల్లో శాంతి, ఆశ, విశ్వాసం, కృప, త్యాగం, వినయం నిండాలని ప్రార్థిస్తూ జరుపుకునే గుడ్ ఫ్రైడే మనందరికీ శుభాన్ని కలిగించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేద్దాం. యేసు ప్రభువు త్యాగం మన హృదయాల్లో కరుణ, విశ్వాసాలను ప్రేరేపించాలని కోరుకుందాం. ఆత్మ పరిశీలన, ఆశల ఆశీర్వాదాలు ఇవ్వాలని వేడుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## ప్రాణాంతకంగా మారుతున్న టైప్-5 మధుమేహ వ్యాధి

అల్ప, మధ్య ఆదాయ దేశాలకు చెందిన బక్కచిక్కిన నిరుపేద యువత పోషకాహార లోపానికి సంబంధించిన ప్రమాదకర డయాబెటిస్ విష వలయంలో బంధించబడి ప్రాణాలను సహితం కోల్పోతున్నారని ఇటీవల విశ్లేషణలు హెచ్చరిస్తున్నాయి. నేటి వరకు ఈ వ్యాధి పట్ల వైద్య రంగమే అయోమయంలో కూరుకుపోవడంతో వ్యాధిగ్రస్తుల బతుకులు గాల్లో దీపాలు అయ్యాయి. సంపన్నులతో పాటు మధ్యాదాయ కుటుంబాలు మితిమీరిన ఆహారపు అలవాట్లతో అధిక బరువు చెరలో చిక్కి టైప్-2 మధుమేహ వలలో పడుతున్నారని, ఇన్సులిన్ సూది మందుతో అదుపు చేస్తున్న టైప్-1 మధుమేహం గూర్చి మనకు తెలుసు. ఇలాంటి స్థూలకాయ రుగ్మతగా టైప్-2 మధుమేహం, ఇన్సులిన్‌తో అదుపు చేయగల టైప్-1 డయాబెటిస్ గూర్చి మనకు తెలిసినప్పటికీ నేడు "పోషకాహారలోప సంబంధ మధుమేహం గూర్చి మనకు చాలా పరిమితంగా తెలుసు. ఇలాంటి పోషకాహారలోప డయాబెటిస్‌ను నేడు టైప్-5 డయాబెటిస్‌గా నేడు అధికారికంగా నామకరణం చేసి గుర్తిస్తున్నామని "ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్" తాజాగా ప్రకటించడం ఒక మంచి పరిణామంగా తీసుకోవాలి.

పోషకాహారలోప టైప్-5 మధుమేహం:

ఇప్పటి వరకు పోషకాహారలోప సంబంధ మధుమేహ వ్యాధి పట్ల అవగాహన, పరిజ్ఞానం తక్కువగా ఉందని, సరైన చికిత్స కూడా లేకపోవడం విచారకరమని, నేడు టైప్-5 మధుమేహాన్ని గుర్తించడం, చికిత్స మార్గాలను నిర్ధారించడం, పరిశోధనలను కొనసాగించడం సత్వరమే కొనసాగడానికి ఈ గుర్తింపు దోహదపడుతుందని వైద్యులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 25 మిలియన్లకు పైగా యువత టైప్-5 మధుమేహ కోరల్లో చిక్కుకున్నారని, వీరిలో అధిక శాతం ఆసియా, ఆఫ్రికా దేశాలకు చెందిన అభాగ్యుల ఉన్నారని తెలుస్తున్నది. గత ఏడు దశాబ్దాలుగా గుర్తించబడిన పోషకాహారలోప మధుమేహం పట్ల సరైన చూపుపడలేదని, నేడు దీనినే టైప్-5గా నామకరణం చేయడంతో ఈ వ్యాధి కట్టడికి ప్రపంచ వైద్య సమాజం దృష్టి పెడుతుందని ఆశిస్తున్నారు.

1985లోనే దీనిని గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ, తర్వాత సరైన అవగాహనకు రాకపోవడంతో ఆ గుర్తింపును 1999లో వెనక్కి తీసుకోవడం జరిగిన విషయం మనకు తెలుసు. నాటి టిబీ, హెచ్ఐవి/ఏయిడ్స్ వలె నేడు పోషకాహారలోప టైప్-5 మధుమేహం పేదరిక యువతకు ప్రమాదకరంగా మారడం కడు విచారకరం. దీనిని తొలి దశలో గుర్తించడం ఒక ఉత్తమమైన మార్గంగా పేర్కొంటున్న వేళ ప్రపంచ పౌర సమాజం దీని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరుతున్నారు.

పోషకాహారలోపం వల్ల ఏర్పడుతున్న టైప్-5 మధుమేహం పట్ల ఇప్పటి నుంచైనా తగిన చికిత్సలు, రోగ నిర్ధారణ పరీక్షలు, వ్యాధి కట్టడికి నూతన మార్గాలను చూపగల పరిశోధనలు ముమ్మరం కావాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల యువత టైప్-5 వ్యాధి చెరలోంచి బయటపడి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుందాం, టైప్-5 డయాబెటిస్‌కు తగు చికిత్సలను కనుగొనే రోజుల కోసం ఎదురుచూద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## హిందువుల దివ్యమైన వానర దైవం - వీర హనుమ వైభవం

### (12 ఏప్రిల్ "హనుమాన్ జయంతి" సందర్భంగా)

హిందువుల హృదయాంతరంగాల్లో వానర దేవుడుగా, సంకట మోచనుడిగా వీర భక్త హనుమ సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. చైత్రమాసంలో శుక్లపక్షం పూర్ణిమ తిథి రోజున, అనగా 02 ఏప్రిల్ 2026న "హనుమాన్ జయంతి"ని భక్తకోటి అత్యంత ఉత్సాహం, ఉల్లాసం, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అనాదిగా ఆధ్యాత్మిక సాంప్రదాయంగా మారింది. రామ నవమి రోజున శ్రీరాముడు జన్మించిన కొద్ది రోజులకు హనుమాన్ జన్మించడం ఓ అద్భుత సందర్భం. శివుడి రుద్ర అవతారంగా మారుతిని పరిగణిస్తారు. మాతా అంజలి, వనరాజు కేసరి దంపతులకు సూర్యోదయా సమయాన జన్మించిన సంకట మోచనుడికి అనేక ప్రియమైన పేర్లు ఉన్నాయి. అంజని పుత్రుడు, మారుతి నందనుడు, భజరంగ్‌బలి, సంకట మోచనుడు, ఆంజనేయుడు, పవన సుతుడు, హనుమంతుడు లాంటి పలు నామాలతో భక్తులు నోరారా పిలుచుకుంటూ పుణీతులు కావడం చూస్తున్నాం.

రెండు పర్యాయాలు హనుమన్ జయంతి వేడుకలు:

హిందు శాస్త్రాల ప్రకారం హనుమంతుడు నేటికీ మన మధ్య ఉంటూ భక్తుల కోర్కెలను తీర్చుతూ, సర్వాంతర్యామిగా సంచరిస్తూనే ఉన్నాడని పేర్కొనబడింది. ఏడాదికి రెండు పర్యాయాలు చిన్న, పెద్ద హనుమాన్ జయంతులను నిర్వహించుకోవడం చూస్తున్నాం. హనుమ జన్మదినాన్ని పురస్కరించుకొని చైత్రమాస శుక్లపక్షంలో పూర్ణిమ రోజున ఒక హనుమాన్ జయంతిని, మార్గశిర అమావాస్య రోజున రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడి విజయంగా "హనుమ విజయం" పేరున 2వ హనుమ జయంతిని నిర్వహించుకుంటున్నాం. హనుమాన్ జయంతిని వేరు వేరు రాష్ట్రాలు వేరు వేరు తేదీల్లో జరుపుకోవడం జరుగుతున్నదని తెలుసుకోవాలి.

హనుమన్ జయంతి వేడుకలు:

హనుమాన్ జయంతి రోజున వేకువ జామున నిద్రలేసి స్నానాలు చేసి, నూతన ఎరుపు రంగు వస్త్రాలు ధరించి హనుమాన్ లేదా సీతారాముల దేవాలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకొని పూజలు నిర్వహించడం తరుచుగా కనిపిస్తుంది. హనుమన్ కీర్తిని ప్రస్తుతించడానికి మనసారా కీర్తనలు, ఉపవాస దీక్షలు, రామాయణ పఠనాలు, దాతృత్వ సేవలు, భజనలు, హనుమ విగ్రహ ర్యాలీలు, సుందరకాండ పఠనాలు, లడ్డు/బోధది/అప్పాల ప్రసాద వితరణలు, వ్రతాలు చేయడం, హనుమ విగ్రహాలకు చందన అలంకరణలు, పేదలకు/భక్తులకు అన్న ప్రసాద వితరణలు, ధ్యానాలు, ధూపదీప నైవేద్యాల సమర్పణలు, అభిషేకాలు, ఆరతి ఇవ్వడం, పూలు/పండ్ల/తాంబూల సమర్పణలు, మంత్రోచ్ఛరణలు, దానధర్మాలు లాంటి పూజలను భక్తకోటి భక్తిప్రపత్తులతో నిర్వహిస్తారు.

41-రోజుల హనుమన్ దీక్షలు :

తెలుగు రాష్ట్రాల్లో 41 - రోజుల పాటు చైత్ర పూర్ణిమ నుంచి వైశాఖ శుక్లపక్ష 10వ రోజు వరకు లేదా చైత్ర పూర్ణిమ నుంచి 41వ రోజు హనుమాన్ జయంతి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో బ్రహ్మచర్యం పాటిస్తూ, కఠోర నియమనిబంధనలు, దురలవాట్లకు నిషేధం విధించుకొని భక్తిభావంతో నిర్వహిస్తారు. హనుమాన్ చాలీసా పారాయణంతో దుష్టశక్తులు తొలగి శాంతి, శ్రేయస్సులు లభిస్తాయనా ప్రగాఢంగా విశ్వసిస్తారు. సీతారాముల అత్యంత ప్రియమైన భక్తుడిగా హనుమకు పేరు ఉంది.

భక్తి, దైవిక శక్తి స్వరూపుడైన హనుమంతుడిని నిజాయితీగా సేవించడం ద్వారా భక్తులు శ్రేయస్సు, దీర్ఘాయువు, దుష్ప్రభావాల నుంచి ఉపశమనం కలుగుతాయి. హనుమాన్ సేవ చేయడం ఫలితంగా మనో బలం, సంపూర్ణ ఆరోగ్యం, శత్రువుల నుంచి రక్షణ, అడ్డంకుల నుంచి విముక్తి ప్రసాదించబడతాయి. జీవితాల్లో కష్టనష్టాల దుఃఖాలను తొలగించే హనుమాన్ జయంతి శుభ గడియల్లో మనసారా చిరంజీవి పవనపుత్రుడిని మనసారా ఆరాదిద్దాం, వారి ఆశీస్సుల దీవెనలను పొందే అర్హత సాధిద్దాం.


డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## గరుడాచలం శ్రీ వీర నారసింహ స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ ఏప్రిల్ 3**జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి మరియు గుండెబోయినపాలెం శివారులో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీర నారసింహ స్వామి వారి దేవస్థానం (గరుడాచలం) అభివృద్ధిలో భాగంగా, నేడు ఘాట్ రోడ్డు నిర్మాణ పనులకు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా శంకుస్థాపన చేశారు. సుమారు కోటి యాభై లక్షల రూపాయల (?1.50 సీఆర్) నిధులతో మంజూరైన ఈ ఘాట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం దేవాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, రానున్న రోజుల్లో గరుడాచలం క్షేత్రాన్ని ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి, గుండెబోయినపాలెం, కొనకంచి మరియు బండిపాలెం గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే, దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని







శాస్త్రోక్తంగా జరిగిన శంకుస్థాపన పూజల్లో భాగస్వాములయ్యారు. ఘాట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించినందుకు గ్రామస్తులు మరియు భక్తులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశ పారం పర్య ధర్మకర్తలు.. చైర్మన్ ఈశ్వరప్రగడ శేషగిరిరావు, రేపాల మోహనరావు, కూటమి పార్టీ నాయకులు.. కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా ఆరాధ్య దైవం పేదల పెన్నిధి తొండపు జనార్ధన్ నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలి

### ఆరుద్ర నాగేశ్వరరావు
### తొండపు దశరథ జనార్ధన్ పేరుతో అన్నదానం నిర్వహించిన ఆరుద్ర నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ ఏప్రిల్ 3** వాత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ పోలిట్ బ్యూరో సభ్యులు తొండపు జనార్ధన్ జన్మదిన పురస్కరించుకొని తన అభిమానుల్లో ఒకరు ప్రధాన అనుచరుల్లో ఒకరు అయినటువంటి ఆరుద్ర నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఉన్నటువంటి శ్రీకృష్ణ వికాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంతోమందికి వైద్యాన్ని ఉచితంగా ఏర్పాటు చేసి వాళ్ళ ఆయుష్షును పెంచడానికి సహకరించినటువంటి గొప్ప



మహోన్నతమైన వ్యక్తి తొండపు జనార్ధన్ ని అదేవిధంగా నా ఆయుషు కూడా తీసుకొని నిండు నూరేళ్లు బ్రతికి పేదల పెన్నిధి పేదలకు ఎంతో సహాయం చేసే ఈ మహోన్నత వ్యక్తి జన్మదిన



కార్యక్రమం రోజు అన్నదానం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం నా పూర్వజన్మ సుకృతం తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని

# జాగృతి సభకు భారీగా తరలిరండి: కవిత పిలుపు

**ఆవిర్భావ కార్యక్రమాలకు కరీంనగర్ నాయకులకు దిశానిర్దేశం**

హైదరాబాద్, ఏప్రిల్ 2

తెలంగాణ జాగృతి రాజకీయ శక్తిగా అవతరించనున్న నేపథ్యంలో సన్నాహక సమావేశాలు వేగం పుంజుకున్నాయి. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈ నెల 25న జరగనున్న జాగృతి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై సభను ఘనంగా నిర్వహించాలని కోరారు. జాగృతి రాష్ట్ర భవిష్యత్తును మార్చే రాజకీయ శక్తిగా ఎదుగుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా జాగృతి ప్రజా సమస్యల పరిష్కారం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై స్పందించి, అవసరమైతే పోరాడి పరిష్కారం సాధించాలని సూచించారు. కరీంనగర్


జిల్లాలో జాగృతిని బలోపేతం చేయడంలో జిల్లా నాయకత్వం

చేస్తున్న కృషిని కవిత అభినందించారు. ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే ఆవిర్భావ కార్యక్రమాలకు విస్తృత ప్రజా మద్దతు సమీకరించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరికలుజిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు యువకులు, మహిళలు జాగృతిలో చేరారు. మడిపల్లి వినీత్ కుమార్, ఎండి తాజ్, పూసాల రణధీర్, రాగటి జీవన్, ముప్పా విజయ్, గాజుల నవ్య, కొలగాని మాధవి, కుతాడి రజిత, పల్లె శారదా, అసియా సుల్తానా తదితరులు కవిత సమక్షంలో పార్టీ కండువా ధరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదాడు శ్రీనివాస్, బీసీ విభాగం అధ్యక్షుడు శ్రీరాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారం కేజీబీవీలో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్

ధర్మసాగర్, ఏప్రిల్ 02



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీఎ)లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ప్రవేశాలు జజుజ గ్రూప్‌లో 40 సీట్లకు నిర్వహించబడనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రవేశాల కోసం ు+=జీజ జజు -- ఖ+దీఎ ී(110జు) -- 2026 ప్రవేశ పరీక్షను మే 3, 2026న నిర్వహించనున్నారు. మార్చి 2026లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. అభ్యర్థులు https://tgrjc.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ మార్చి 16, 2026 నుంచి ఏప్రిల్ 15, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ.200గా నిర్ణయించగా, ప్రవేశాలు పరీక్షలో సాధించిన ప్రతిభ ఆధారంగా మరియు కేజీబీవీ మార్గదర్శకాల ప్రకారం చేపడతారు. ఈ విద్యాలయంలో రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు జూూూ కోర్సుకు ప్రత్యేక ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ అందించనున్నట్లు ప్రత్యేకాధికారిణి ఎం. మాధవి తెలిపారు.

# గ్రామ సమస్యలు తెలుసుకునేందుకే గ్రామ సభలు : ఎమ్మెల్యే కడియం శ్రీహరి








**స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 02 (తెలుగు గళం)**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పామునూరు గ్రామంలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ తదితర అభివృద్ధి పనుల కోసం రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో 23 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, రెండో విడతలో మరో 30 ఇళ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి పనితీరు గురించి ప్రజలకే తెలుసని వ్యాఖ్యానించారు. బంజరు కాలువ, పర్రె కాలువ పనులను ఏడాది లోపు పూర్తి చేస్తామని, పామునూరు నుంచి నమిలిగొండ వరకు రోడ్డు పనులను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. తాను ఇచ్చిన మాట తప్పనని, హామీలు అమలు చేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందున ఐకేపి సెంటర్ ఏర్పాటుకు వెంటనే 2 ఎకరాల స్థలం గుర్తించి కేటాయించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. వారం రోజుల్లో ఐకేపి సెంటర్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్లపల్లి జయ శివకుమార్, వార్డు సభ్యులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



హైదరాబాద్, ఏప్రిల్ 2 హనుమాన్ జయంతి సందర్భంగా రాంనగర్ మరియు అడిక్మెట్ డివిజన్‌లలోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భిక్షపతి, చిట్టి, బొట్టు శ్రీను, శ్రీహరి, కన్నా, శేఖర్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.

# పేదల కోసం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీకి విరాళాలందించాలి

**- జఫర్గఢ్ లో సిపిఐ నిధుల సేకరణ కార్యక్రమం**

జఫర్గఢ్, ఏప్రిల్ 2

పేద ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కు ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిధి సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి జువారి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దోపిడీ, పీడనలేని సోషలిజం వ్యవస్థ సాధన లక్ష్యంగా సిపిఐ అనేక ఉద్యమాలను నిర్మిస్తున్నదన్నారు. అనుబంధ సంఘాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలలో ఉద్యమాలపై ఆసక్తి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల వల్ల ప్రత్యక్షంగా పాల్గొనలేని వారు ఆర్థికంగా సహకరించి ఉద్యమాలను బలోపేతం చేయాలని కోరారు. ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న




'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడి, అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపిందని చెప్పారు. దేశ స్వాతంత్ర పోరాటం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు కీలక పాత్ర పోషించిందన్నారు. భూ సంస్కరణలు, ఈఎస్ఐ, పీఎఫ్, సమాచార హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, వయోజన ఓటు హక్కు సాధనలో కమ్యూనిస్టుల పోరాటం విశేషమని వివరించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని త్యాగాలకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం.డి. యాకుబ్ పాషా, పార్టీ నాయకులు వడ్లకొండ సుధాకర్, ఎం.డి. నుర్నిశ, వేల్పుల పెద్దరాములు, రాడపక సత్తయ్య, మంద బుచ్చయ్య, కోడారి మల్లేశం, బుల్లె సాయులు, ఎం.డి. అలీఫా, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన ధరల భారంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2



ఇంధన ధరల పెరుగుదలతో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల సాగు ఖర్చులు గణనీయంగా పెరిగి రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్ ఆధారిత ధరల విధానం కారణంగా రైతులపై అదనపు భారం పడుతోందని, వ్యవసాయ రంగానికి ప్రత్యక్ష ఉపశమనం కల్పించే విధంగా ప్రత్యేక ధరలు లేదా సబ్సిడీలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. పంటల రవాణా, ఎరువులు, వ్యవసాయ యంత్రాల వినియోగం అన్నీ ఇంధనంపై ఆధారపడి ఉండటంతో ధరల పెరుగుదల రైతులను ఆర్థికంగా కుంగదీస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి, ఇంధన ధరలను ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయిస్తాయని తెలిపారు. అవసరమైతే కేంద్రం పన్ను తగ్గింపుల ద్వారా జోక్యం చేసుకుంటుందని, గతంలో ఎక్సైజ్ సుంకాల తగ్గింపు వంటి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. అయితే, ఈ చర్యలు సాధారణ వినియోగదారులకు మాత్రమే పరిమితమై రైతులకు ప్రత్యక్ష ఉపశమనం అందలేదని కడియం కావ్య అభిప్రాయపడ్డారు. వరంగల్ జిల్లాలో ధరలు కొంత తగ్గినా రైతులపై భారం తగ్గలేదని పేర్కొంటూ, రైతులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని కేంద్రాన్ని మరోసారి కోరారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# గ్యాస్ ధరల పెంపుపై ఐద్వా ఆగ్రహం – – వెంటనే తగ్గించాలని డిమాండ్

**యుద్ధం పేరుతో ధరల పెంపు అన్యాయం: పాలడుగు ప్రభావతి**





**నల్లగొండ, ఏప్రిల్ 02**

వంటింటి గ్యాస్ ధరలను యుద్ధం పేరుతో పెంచడం అన్యాయమని, వెంటనే తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. నల్లగొండ మండలం అనంతారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ధరలు అమాంతం పెరిగిపోయాయని, దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరల కారణంగా ప్రజలు తినలేని, కొనలేని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను విస్మరించి, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురికికాలువలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు. మహిళలు ఐద్వా సంఘంలో సభ్యులుగా చేరి తమ హక్కుల కోసం ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కొండ అనురాధ, శాఖ కార్యదర్శి కమ్మపాటి లక్ష్మి, అధ్యక్షురాలు వెలుగు పున్నమ్మ, నాయకురాలు రుద్రాక్ష హేమలత, నాంచారమ్మ, యాదమ్మ, పార్వతమ్మ, అంజమ్మ, అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుడు బిర్రు బుచ్చయ్యకు హార్ట్ ఎటాక్ - -పలువురు ప్రముఖుల సంతాపం

జనగామ



జనగాం మండలం ఎల్లంల గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బిర్రు బుచ్చయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మరణంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు బిర్రు ఇస్తారి, శ్రీ పద్మ వంశీ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడిగా పనిచేశారు. అలాగే నాగరత్న సేవా సంఘాన్ని స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుచ్చయ్య మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు ఇస్తారి ఫోన్ ద్వారా పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, గద్వాల్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లికార్జున్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, హౌసింగ్ బోర్డ్ డీఈ బజార్ లాల్, జనగాం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఉత్తము తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# లాంఛ్‌కు రెడీగా 2026 సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్- టీజర్ చూశారా?




ద్విచక్ర తయారీ సంస్థ సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా, తన 2026 సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్ స్కూటర్‌ను ఏప్రిల్ 2న విడుదల చేయడానికి సిద్ధమైంది. దీనిలో భాగంగా కంపెనీ తాజాగా ఒక టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ చిత్రం స్కూటర్ హెడ్‌ల్యాంప్‌ను క్లుప్తంగా చూపిస్తోంది. ఇది భారత మార్కెట్ కోసం ఉద్దేశించిన, తర్వాతి తరం (అవఞ-స్త్రవఅవతీ-ఫఅశీఱ) "2026 సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్" అని బలంగా సూచిస్తోంది. ఈ బర్గ్మాన్ స్ట్రీట్ 2018 నుంచి విక్రయాలకు అందుబాటులో ఉంది. ఇది 125ఎఎ విభాగంలో సుజుకి అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లలో ఒకటిగా కొనసాగుతోంది.2026 సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్ డిజైన్: ఈ స్కూటర్ టీజర్, ప్రస్తుత మోడల్‌కు భిన్నంగా, స్ప్లిట్ హెడ్‌ల్యాంప్ లేఅవుట్‌తో కూడిన సరికొత్త హెడ్‌ల్యాంప్ సెటప్‌ను వెల్లడిస్తోంది. చూస్తుంటే, ఈ కొత్త డిజైన్ అంతర్జాతీయ మార్కెట్లలో అమ్ముడవుతున్న అధిక-డిస్‌ప్లేస్‌మెంట్ బర్గ్మాన్ మోడళ్ల నుంచి ప్రేరణ పొందినట్లు కనిపిస్తోంది.సుజుకి మోటార్‌సైకిల్ ఈ స్కూటర్‌కు సంబంధించిన సాంకేతిక వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, తాజా "సుజుకి యాక్సెస్"లో ప్రవేశపెట్టిన అప్‌డేట్‌ల నుంచి కొత్త బర్గ్మాన్ స్ట్రీట్ ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ఈ అప్‌డేట్‌లలో 125ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజిన్‌కు చేసిన మార్పులు ఉన్నాయి, అవి: అప్‌డేట్ చేసిన క్యామ్‌షాఫ్ట్ ప్రొఫైల్, సవరించిన ఫ్యూయల్ ఇంజెక్టర్ మౌంటింగ్ యాంగిల్, కొత్తగా డిజైన్ చేసిన క్రాంక్‌కేస్, ఎయిర్ ఇన్‌టేక్ సిస్టమ్‌లో మెరుగుదలలు.సుజుకి యాక్సెస్ ట్రాన్స్‌మిషన్?ను కూడా అప్డేట్? చేశారని, ఇందులో కొత్త 'రోలర్-టైప్ వన్-వే క్లచ్', సవరించిన క్లచ్ స్ప్రింగ్‌లు ఉన్నాయని గమనించాలి. ఇప్పుడు 2026 సుజుకి బర్గ్మాన్?లో కూడా ఇటువంటి మార్పులనే ఆశించవచ్చు; వీటితో పాటు, ఈంజెక్టర్ మౌంటింగ్ యాంగిల్, కొత్తగా డిజైన్ చేసిన క్రాంక్‌కేస్, ఎయిర్ ఇన్‌టేక్ సిస్టమ్‌లో మెరుగుదలలు.సుజుకి యాక్సెస్ ట్రాన్స్‌మిషన్?ను కూడా అప్డేట్? చేశారని, ఇందులో కొత్త 'రోలర్-టైప్ వన్-వే క్లచ్', సవరించిన క్లచ్ స్ప్రింగ్‌లు ఉన్నాయని గమనించాలి. ఇప్పు మోడల్‌కు ప్రత్యేకమైన ట్యూనింగ్ కూడా ఇందులో ఉండవచ్చు. ఈ విభాగంలో పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకుని, సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్ 150 వంటి అధిక డిస్‌ప్లేస్‌మెంట్ వెర్షన్‌ను ప్రవేశపెట్టవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.6 సుజుకి బర్గ్మాన్ ఫీచర్లు (అంచనా): ఈ అప్?కమింగ్ సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్ మోడల్ ఫీచర్ల పరంగా కొన్ని అప్డేట్?లను కూడా పొందవచ్చు. 2025 యాక్సెస్ 125 మోడల్‌లో పరిచయం చేసిన 4.2-అంగుళాల రంగు ుఖీ డిస్‌ప్లేతో పాటు, అదనపు కనెక్టివిటీ ఫీచర్లు కూడా ఇందులో ఉండే అవకాశం ఉంది. ఈ అప్డేట్?తో, ఈ 'మాక్సీ-స్టైల్' స్కూటర్‌లో ాాదీూ సదుపాయం కూడా అందుబాటులోకి రావచ్చు.

# సౌందర్య సంరక్షణకు 'రోజ్‌వాటర్' - మీరు ఎలా ఉపయోగిస్తున్నారు?



రంగురంగుల గులాబీలను చూస్తే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుంది. అయితే, సౌందర్య పరిరక్షణలోనూ రోజర్ వాటర్ పాత్ర ఎంతో ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో గులాబీ రేకులను నీటిలో మరిగించి ఆవిరి చేయడం ద్వారా తయారయ్యే ఈ సహజ ద్రవంలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇది చర్మంపై చికాకును తగ్గించడం నుంచి జుట్టుకు పోషణ అందించడం వరకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు. తెలుసుకుందాం!టోనర్‌గా : గులాబీలో ఉండే సమతుల్య గుణాలు దీనిని ఒక అద్భుతమైన టోనర్?గా మారుస్తాయి. ఇది చర్మం జూ౧ స్థాయిని క్రమబద్ధీకరించడానికి, రంధ్రాలను బిగుతుగా చేయడానికి, వాపును తగ్గించడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్?లో విటమిన్లు, ముఖ్యంగా విటమిన్ సి తో పాటు ఫినోలిక్ సమ్మేళనాలు, కెరోటినాయిడ్లు, టోకోఫెరోల్, బయోఫ్లేవనాయిడ్లు, టానిన్లు, అస్థిర నూనెల, పెక్టిన్‌లను సమృద్ధిగా కలిగి ఉంటాయని పేర్కొంది.మండే ఎండల్లో చర్మ సంరక్షణ - ఈ జాగ్రత్తలు అవసరమంటున్న ఫేస్ మిస్ట్ : రోజ్ వాటర్? చర్మానికి తక్షణమే తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా చర్మ సమతుల్యతను కాపాడుతుందని నిపుణులు చెబుతున్నారు.క్లెన్సర్?గానూ : రోజ్?వాటర్? మంచి క్లెన్సర్?గా కూడా పని చేస్తుందట. ఇది మన ముఖంపై ఉన్న జిడ్డుని, పేరుకుపోయిన మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా మార్చుతుందని నిపుణులు చెబుతున్నారు. గులాబీ రేకుల్లోని సహజసిద్ధమైన నూనెలు సహకరిస్తాయంటున్నారు. ఈ క్రమంలో స్నానం చేసే నీటిలో కొద్దిగా రోజ్‌వాటర్ లేదా కొన్ని గులాబీ రేకలను వేసుకుంటే చర్మం మెరుపును సంతరించుకుంటుందట.నల్లటి వలయాలు : కళ్ల కింద నల్లటి వలయాల్ని తగ్గించుకోవడానికి రోజ్‌వాటర్‌ను ఉపయోగించవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొద్దిగా రోజ్‌వాటంని తీసుకొని అందులో కాటన్?ను ముంచి కళ్ల కింద మృదువుగా మర్దన చేయాలంటున్నారు. ఇలా వారానికి రెండు లేదా మూడు సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుందట. అలాగే, ఇందులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై వచ్చే దురద, మంటను తగ్గిస్తాయట.
హెయిర్ రిన్స్ : రోజ్‌వాటర్‌లో తేమను అందించే గుణాలు జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేస్తుదంటున్నారు నిపుణులు. ఇది మాడుపై దురదను తగ్గించడానికి, చుండ్రును అరికట్టడానికి, సహాయపడుతుందని చెబుతున్నారు.జుట్టు సహజసిద్ధమైన కండిషనింగ్ గుణాలు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయట. ఈ క్రమంలో జుట్టు కోసం వాడే షాంపూ లేదా కండిషనర్?లో కొన్ని చుక్కల రోజ్?వాటర్? కలుపుకొంటే సరిపోతుందని నిపుణులు సూచిస్తున్నారు. లేకుంటే గులాబీ రేకల పేస్ట్‌ను జుట్టుకు, కుదుళ్లకు పట్టించి, 10-15 నిమిషాల తర్వాత తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందట.సహజమైన మేకప్ రిమూవర్‌గా : రోజ్?వాటర్ చాలా సున్నితమైనది. చర్మానికి ఎటువంటి హాని చేయదు. కాబట్టి, ఇది ఒక ప్రభావవంతమైన మేకప్ రిమూవర్?గా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఒక కాటన్ ప్యాడ్‌ను రోజ్ వాటర్‌లో ముంచి, ముఖంపై మెల్లగా తుడుస్తూ మేకప్‌ను సులభంగా తొలగించవచ్చట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



**భారత్?లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం!**

ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ః స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపార మైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఖ౹ ాఅవ మీఖఎవ ఘఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్?షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది.
అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీూఖీ250= వీశీశీ3-అజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.
మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!





నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

## గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

## దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

## కొబ్బరి చిప్పలో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

## గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

## దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

## గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

## పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.
విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శు భాలు పొందవచ్చు.

## ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.



# వైభవ్ సూర్యవంశీ భారీ రికార్డ్..

రాజస్థాన్ రాయల్స్ తరపున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ, బలమైన చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. కేవలం 17 బంతుల్లో 52 పరుగులు చేసిన ఈ యువ కెరటం, అందులో కేవలం 15 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తి చేసి ఐపీఎల్ రికార్డులను సమం చేశాడు. మైదానం నలుమూలలా అతను బాదిన షాట్లు చూస్తుంటే, ఒక అనుభవజ్ఞుడైన అంతర్జాతీయ ఆటగాడు ఆడుతున్నట్లు అనిపించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వైభవ్ అద్భుత ప్రదర్శన చూసిన పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్, అతడిని వెంటనే భారత టీ20 జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. ఇంత చిన్న వయస్సులో ఇంతటి పరిణతితో ఆడటం అసాధారణమని, ఐపీఎల్ ముగియగానే అతను టీమ్ ఇండియా నీలి రంగు జెర్సీలో కనిపిస్తాడని అక్మల్ జోస్యం చెప్పారు. సరిహద్దుల అవతల నుంచి కూడా వైభవ్ ప్రతిభకు ప్రశంసలు దక్కడం అతని సత్తాకు నిదర్శనం. వైభవ్ సూర్యవంశీలో ఉన్న అతిపెద్ద బలం అతని భయం లేని బ్యాటింగ్ శైలి. లక్ష్యం చిన్నదైనా, పెద్దదైనా ఏమాత్రం తడబడకుండా బౌలర్లపై విరుచుకుపడటమే ఇతని శైలి. యశస్వి జైస్వాల్‌తో కలిసి అతను అందించిన ఓపెనింగ్ భాగస్వామ్యం రాజస్థాన్ జట్టుకు సునాయాస విజయాన్ని అందించింది. కేవలం పరుగులు చేయడమే కాకుండా, మ్యాచ్ పరిస్థితులను బట్టి తన ఆటను మార్చుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ వైభవ్ ఆటతీరును సరదాగా ప్రశంసించారు. "ఈ ఒక్క బబ్లూ అందరికంటే భారంగా మారాడు" అంటూ వైభవ్ దూకుడును కొనియాడాడు. అనుభవజ్ఞులైన బౌలర్ల బంతులకు కూడా తన దగ్గర సమాధానం ఉందని వైభవ్ నిరూపించాడు. అతని షాట్ ఎంపిక, మైదానంలో చూపే తెగువ భారత క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకమని నిపుణులు అంటున్నారు. ఏదేమైనా, 15 ఏళ్లకే భారత జట్టులో చోటు సంపాదిస్తే, అది క్రికెట్ చరిత్రలోనే ఒక అద్భుత ఘట్టంగా నిలిచిపోతుంది.

# అభిషేక్ శర్మ నంబర్ వన్

**ఇషాన్ కిషన్ నంబర్ టూ**

**టాప్ పది స్థానంల్లో నలుగురు భారతీయులు !**

**ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల..**

అంతర్జాతీయ క్రికెట్ మండలి టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టాప్ రెండు స్థానాలను భారత యువ సంచలనాలు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కైవసం చేసుకున్నారు. అభిషేక్ శర్మ ఏకంగా 875 రేటింగ్ పాయింట్లతో నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోగా.. అగ్రస్థానానికి కేవలం నాలుగు పాయింట్ల దూరంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 871 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇలా ఇద్దరు ఆటగాళ్ల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వరుసగా తొలి రెండు స్థానాలను ఆక్రమించడం ఇదే తొలిసారి. టాప్ 10 స్థానంలో మొత్తం నలుగురు భారతీయులు ఉండటం మరో విశేషం. యువ సంచలనం తిలక్ వర్మ ఆరో స్థానంలో నిలవగా.. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఏడో స్థానంలో కొనసాగుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తున్నారు. టాప్ 20 బ్యాటర్ల జాబితాలో ఇతర దేశాల ఆటగాళ్ల స్థానాల్లో స్వల్ప మార్పులు మాత్రమే చోటుచేసుకున్నాయి. ఇంగ్లండ్ వెటరన్ బ్యాటర్ జోస్ బట్లర్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో ర్యాంకుకు చేరుకోగా, న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సీఫెర్ట్ ఒక స్థానం దిగజారి తొమ్మిదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. ఇటీవలే న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కించుకున్న దక్షిణాఫ్రికా ఆటగాడు కోనర్ ఎస్టర్‌హుజెన్ తన ర్యాంకును అమాంతం మెరుగుపరుచుకున్నాడు. గతంలో టాప్ 100 వెలుపల ఉన్న అతను ఏకంగా 39వ స్థానానికి దూసుకురావడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అదే సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన కివీస్ ఆటగాడు టిమ్ రాబిన్సన్ 32వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగం విషయానికి వస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. భారత అగ్రశ్రేణి స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో నిలవగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదో ర్యాంకులో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అగ్రస్థానంలో ఆధిపత్యం చెలాయిస్తుండగా.. భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో విశేషంగా రాణించిన దక్షిణాఫ్రికా బౌలర్లు గెరాల్డ్ కోయెట్జీ, ఒట్నీల్ బార్ట్‌మాన్ లాంటి అద్భుత ఆటగాళ్లు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారీగా ఎగబాకారు. రానున్న ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు టీమిండియా ఆటగాళ్లు మూడు విభాగాల్లోనూ సత్తా చాటుతుండటం భారత క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది.



# ధోనీ, కపిల్ దేవ్‌కు క్షమాపణలు చెప్పిన యువరాజ్ సింగ్..



తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్‌కు స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. ఇలా మాట్లాడవద్దని తన తండ్రికి కూడా సూచించినట్లు పేర్కొన్నాడు.మాజీ క్రికెటర్, కోచ్ అయిన యోగ్‌రాజ్ సింగ్ తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ విజయాల్లో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించినప్పటికీ, అతని కెప్టెన్సీ రాకుండా ధోనీ అడ్డుకున్నాడని యోగ్‌రాజ్ సింగ్ పలు ఇంటర్వ్యూల్లో ఆరోపించాడు. అంతేకాకుండా తన కెరీర్ త్వరగా ముగియడానికి దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ కారణమని చెప్పాడు. ఆ సమయంలో అతన్ని చంపాలనుకున్నానని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారం రేపాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న యువరాజ్ సింగ్‌ను తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు గురించి ప్రశ్నించగా విచారం వ్యక్తం చేశాడు. ఇలా మాట్లాడకుండా తన తండ్రిని అడ్డుకునే ప్రయత్నం చేశానని తెలిపాడు. 'నేను కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీలకు క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. ఇది సరికాదని మా నాన్నకు కూడా చెప్పాను'అని ఆ ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ బదులిచ్చాడు. 1980లో భారత జాతీయ జట్టు నుంచి కపిల్ దేవ్ తనను తప్పించారని, ఆ తర్వాత నార్త్ జోన్, హర్యానా జట్ల నుంచి కూడా తొలగించాడని యోగ్ రాజ్ సింగ్ ఆరోపించాడు. ఆ సమయంలో కపిల్ దేవ్‌ను చంపాలనుకున్నానని గతేడాది ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. చండీగఢ్‌లోని కపిల్ నివాసానికి పిస్టల్‌తో వెళ్లానని చెప్పుకొచ్చాడు. 'కపిల్ దేవ్ భారత్, నార్త్ జోన్, హర్యానా జట్లకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు నన్ను అకారణంగా జట్టు నుంచి తొలగించాడు. నా భార్య(యువరాజ్ సింగ్ తల్లి) ఈ విషయమై కపిల్ దేవ్‌ను నిలదీయాలని కోరింది. ఆ వ్యక్తికి బుద్ధి చెబుతానని నేను ఆమెతో అన్నాను. నా పిస్టల్ తీసుకుని సెక్టర్ 9లోని కపిల్ ఇంటికి వెళ్లాను. అతను తన తల్లితో కలిసి బయటకు వచ్చాడు. నేను అతడిని చాలా తిట్టాను. నీ వల్ల నేను ఒక స్నేహితుడిని కోల్పోయానని అరిచాను.నువ్వు చేసిన పనికి ప్రతిఫలం అనుభవిస్తావని చెప్పాను. నీ తలలోకి బుల్లెట్ దింపాలనుంది. కానీ నీ పక్కన ఉన్న నీ పుణ్యమూర్తి అయిన తల్లి కోసం వదిలేస్తున్నాను అని చెప్పాను. ఆ క్షణమే నేను క్రికెట్ ఆడకూడదని, యువీని ఆడించాలని నిర్ణయించుకున్నాను'అని యోగరాజ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. యోగరాజ్ విమర్శలు కేవలం కపిల్ దేవ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిషన్ సింగ్ బేడీ, ఎంఎస్ ధోనీ వంటి ఇతర దిగ్గజాలపై కూడా ఆయన విమర్శలు గుప్పించాడు. 'నేను బిషన్ సింగ్ బేడీ, కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీల గురించి మాట్లాడుతున్నాను. నేను ఎవరితో అయితే ఉన్నానో వారి గురించి మాట్లాడగలను. వారు ప్రజలను చాలా హీనంగా చూశారు. తప్పు ఎప్పుడూ తప్పే. రెండు తప్పులు కలిసి ఒక ఒప్పిదాన్ని చేయలేవు. మన క్రికెటర్లను, జట్టును మన కెప్టెన్లే నాశనం చేశారు.'అని యోగరాజ్ వ్యాఖ్యానించాడు.

# శ్రీలంక క్రికెట్ బోర్డుపై కోర్టులో నువాన్ తుషారా కేసు



ఐపీఎల్ 2026 సీజన్ ఉత్కంఠభరితంగా కొనసాగుతున్న నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర(ఆర్సీబీ) జట్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్సీబీ స్టార్ పేసర్, శ్రీలంకకు చెందిన నువాన్ తుషారా తన దేశ క్రికెట్ బోర్డుపై కోర్టులో కేసు వేశారు. ఐపీఎల్ ఆడేందుకు తనకు నో ఆబ్జెక్షన్ సరిఫికేట్(ఎన్వోసీ) నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ నువాన్ తుషారా ఈ నిర్ణయం తీసుకున్నాడు.నువాన్ తుషారా ఐపీఎల్ 2026లో పాల్గొనేందుకు శ్రీలంక క్రికెట్ బోర్డును అనుమతి కోరగా.. బోర్డు నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలను ఆయన అందుకోలేదనే కారణంతో ఎన్వోసీని నిరాకరించింది. అయితే తన కెరీర్ అంతటా తన ఫిట్‌నెస్ స్థాయిలు ఇలాగే ఉన్నాయని.. గతంలో ఇదే ఫిట్‌నెస్‌తో ఆడినప్పుడు నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చిన బోర్డు.. ఇప్పుడు నిరాకరించడం అన్యాయమని నువాన్ తుషారా వాదిస్తున్నాడు. బోర్డు నిర్ణయం వల్ల తాను ఆర్థికంగా, కెరీర్ పరంగా ఎంతో నష్టపోతున్నానని తుషారా ఆవేదన వ్యక్తం చేశాడు.శ్రీలంక క్రికెట్ బోర్డుతో తనకున్న సెంట్రల్ కాంట్రాక్టు మార్చి 31తో ముగిసిందని.. దానిని పునరుద్ధరించుకోవడానికి తనకు ఇష్టం లేదని నువాన్ తుషారా స్పష్టం చేశాడు.

# లక్నో స్టేడియంలో ఫ్యాన్స్ వీరంగం..

ఐపీఎల్ 2026లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా సాగుతున్న మ్యాచ్‌ను చూసేందుకు వచ్చిన అభిమానుల మధ్య చిన్నపాటి వాగ్వాదం చివరకు పెద్ద గొడవకు దారితీసింది. స్టేడియం లోపలే అభిమానులు ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దావానలంలా వ్యాపించాయి. ఘర్షణకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. గొడవ ముదరడంతో వెంటనే స్పందించిన పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను విడదీశారు. మ్యాచ్ విషయానికి వస్తే, మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో కేవలం 141 పరుగులకే కుప్పకూలింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ తమ అద్భుత బ్యాటింగ్‌తో విజయతీరాలకు చేర్చారు. ఇంకా రెండు ఓవర్ల సమయం మిగిలి ఉండగానే ఢిల్లీ జట్టు విజయాన్ని అందుకుంది.



# అభిషేక్ శర్మ క్యాచ్ ఔట్‌పై దుమారం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ వివాదాస్పద రీతిలో ఔటయ్యాడు. దూకుడుగా బ్యాటింగ్ చేసిన అభిషేక్ శర్మ(21 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 48) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. బ్లెస్సింగ్ ముజర్బానీ బౌలింగ్‌లో అతను ఇచ్చిన క్యాచ్‌ను డీప్ స్క్వేర్ లెగ్‌లో వరుణ్ చక్రవర్తి అందుకున్నాడు. అయితే ఈ క్యాచ్‌ను అందుకునే క్రమంలో బంతి నేలకు తాకినట్లు అనిపించింది. దాంతో ఫీల్డ్ అంపైర్ థర్డ్ అంపైర్ సమీక్ష కోరాడు. పలు కోణాల్లో రిప్లేలను పరిశీలించిన థర్డ్ అంపైర్.. చివరకు ఔట్‌గా ప్రకటించాడు. కానీ రిప్లేలో కూడా బంతికి నేలకు తాకినట్లు కనిపించింది. కానీ అంపైర్ స్పష్టమైన ఆధారం లేకుండా ఔటివ్వడంతో అభిషేక్ శర్మ తీవ్ర నిరాశతో మైదానం వీడాడు. ఈ నిర్ణయంపై అతను తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రాస్సీ వాన్ డెర్ డస్సెన్ గుడ్ బై!




దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్, వెటరన్ బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో 37 ఏళ్ల వయసులో ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన అంతర్జాతీయ కెరీర్లో దక్షిణాఫ్రికా తరపున మూడు ఫార్మాట్లలోనూ ప్రాతినిధ్యం వహించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించాడు.తన రిటైర్మెంట్‌ను ప్రకటిస్తూ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అత్యంత భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశాడు. "దక్షిణాఫ్రికా జెర్సీని ధరించడం అనేది ఓ ఆటగాడిగా నా జీవితంలో అత్యున్నత శిఖరం. ఈ ప్రయాణం నా పట్టుదలను, అంకితభావాన్ని నిరంతరం పరీక్షిస్తూనే.. మరిచిపోలేని గౌరవాన్ని అందించింది. నా దేశం కోసం ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన అతిపెద్ద పురస్కారంగా భావిస్తాను" అని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ రాసుకొచ్చాడు. అంతర్జాతీయ మ్యాచ్‌ల నుంచి తప్పుకున్నా.. దేశవాళీ క్రికెట్లో తన జట్టు 'లయన్స్' తరపున ఆడతానని, భవిష్యత్తులో కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించే ఆలోచన ఉందని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ స్పష్టం చేశాడు.అంతర్జాతీయ వేదికలపై రాణించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న లీగ్ అయిన ఐపీఎల్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. 2022లో రాజస్థాన్ రాయల్స్ తరపున రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అయితే ఆ జట్టులో ఉన్న విపరీతమైన పోటీ కారణంగా రాస్సీ వాన్ డెర్ డస్సెన్‌కు కేవలం మూడు మ్యాచ్‌ల్లో కేవలం 22 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత జరిగిన వేలంలో ఏ జట్టూ ఆసక్తి చూపకపోవడంతో ఐపీఎల్‌లో రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ప్రస్థానం త్వరగానే ముగిసింది.ఈ స్టార్ క్రికెటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఆలస్యంగా అంటే 2019లో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టినప్పటికీ.. అతి తక్కువ కాలంలోనే దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్ వెన్నెముకగా మారాడు. తన కెరీర్లో మొత్తం 18 టెస్టులు, 71 వన్డేలు, 57 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 6 అర్ధ సెంచరీలతో 905 పరుగులు సాధించగా.. వన్డేల్లో 6 సెంచరీలు, 17 అర్ధ సెంచరీల సాయంతో 2,657 పరుగులు చేసి అద్భుతమైన సగటును నమోదు చేశాడు. టీ20 ఫార్మాట్లో 10 అర్ధ శతకాలతో 1,406 పరుగులు బాదాడు.ఆగస్టు 2025లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో చివరిసారిగా దక్షిణాఫ్రికా జెర్సీలో కనిపించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన ఆటతో జట్టుకు ఎన్నో క్లిష్ట సమయాల్లో అండగా నిలిచాడు. ముఖ్యంగా వన్డేల్లో డస్సెన్ స్థిరమైన బ్యాటింగ్ జట్టుకు ఎంతో బలాన్ని ఇచ్చేది. ఇప్పుడు ఆయన రిటైర్మెంట్‌తో దక్షిణాఫ్రికా మిడిలార్డర్‌లో ఓ శకం ముగిసినట్లయింది. ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తూ సహచర ఆటగాళ్లు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

శుక్రవారం, ఏప్రిల్ 03, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.

---





# రామాయణ టీజర్ విడుదల

రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణబీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణబీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణబీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు.దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.

# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి


## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు.ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.




# కేరళ గడ్డపై గాన గంధర్వుడు.. పాలక్కాడ్‌లో ఎస్పీబీ విగ్రహావిష్కరణ

గాన గంధర్వుడు, దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. సంగీతానికి భాషతో సంబంధం లేదని నిరూపిస్తూ, కేరళ గడ్డపై ఆయన భారీ విగ్రహం కొలువుదీరింది. పాలక్కాడ్‌లోని వీటీ భట్ట తిరిప్పాడ్ కల్చరల్ సెంటర్‌లో ఎస్పీబీ 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన కుటుంబ సభ్యులు, ప్రముఖులు, అభిమానుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఎస్పీ బాలు కుమారుడు ఎస్పీ చరణ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గాయకులు మనో, చిత్ర, హరిహరన్, సుజాత మోహన్, విజయ్ ఏసుదాస్ సహా పలువురు సినీ సంగీత ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సంగీత మేఘం' పేరిట ఓ ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి, తమ గానంతో బాలుకు స్వర నివాళి అర్పించారు. ప్రముఖ శిల్పి ఉన్ని కణయ్ ఈ విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. గతంలో హైదరాబాద్‌లో ఎస్పీబీ విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రాంతీయ వాదాలతో వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. అయితే, తెలుగు రాష్ట్రాలకు భిన్నంగా పరాయి రాష్ట్రమైన కేరళలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా బాలు విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆయన కీర్తికి దక్కిన నిజమైన గౌరవమని సంగీత ప్రియులు అభిప్రాయపడుతున్నారు. కళాకారుడికి హద్దులుండవని కేరళ ప్రజలు చాటి చెప్పారని




ప్రశంసిస్తున్నారు.16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఎస్పీబీ... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 2020లో కరోనాతో ఆయన కన్నుమూసినప్పటికీ, తన గానంతో సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కేరళలో ఈ విగ్రహావిష్కరణ ఆయన అజరామరమైన కీర్తికి నిదర్శనంగా నిలుస్తుంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com